ANDHRA JYOTI Vijayawada, Regd. No. H. 543 ఉదయం ★★ Telephone 1343

జై హిం ద్
నాణ్యమైన సరుకులు - సరిసమైన ధరలు
మా వినియోగదార్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
1966
ది అనపర్తి కన్‌సమర్స్
కో-ఆపరేటివు స్టోర్సు లిమిటెడ్ నెం D 1339
ప్రెసిడెంటు — శ్రీ కర్రి దొరయ్యరెడ్డి
సెక్రటరీ — శ్రీ మూరెళ్లపురుషోత్తమశర్మ
డీలర్సు — పుష్టుగ్రెయిన్సు, ఎరువులు, కిరాణా, ప్యాన్సీ, బేవరేజస్
అనపర్తి ఇట్లు,
30-12-65 బోర్డు ఆఫ్ డైరెక్టర్సు.

ఆంధ్రజ్యోతి
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 120971

దొంగలను పట్టే యంత్రం

లండన్, జనవరి 5— ఒక స్థానిక పారిశ్రామిక సంస్థ తయారు చేసిన దొంగను పట్టుకునే యంత్రాలు 1965 లో మొత్తం పద్నాలుగు వందల మంది దోపిడి అరెస్టులకు తోడ్పడ్డాయి.

ఈ యంత్రాలు అమర్చిన ప్రదేశాలలో గత ప్రపంచ సంగ్రామం మొదలైన తరువాత ఇంతవరకు మొత్తం రెండు వేల మంది దొంగలు పట్టుబడినారు. వీటిని అమర్చిన ప్రదేశంలో దొంగ ప్రవేశిస్తే సమీపంలో వున్న పోలీస్‌స్టేషన్‌లో గంట మ్రోగుతుంది. అయితే ఆ సంగతి దోపిడికి ఎంతమాత్రం తెలియదు.

సంపుటి 6 :: సంచిక 185 | విజయవాడ, జనవరి 6, 1966 గురువారం | 6 పేజీలు :: 10 పైసలు

కీలక ఘట్టంలో పడిన తాష్కెంట్ చర్చలు

బుధవారం ఉదయం గంటసేపు శాస్త్రి, అయూబ్‌ల సంభాషణలు

శ్రీ శాస్త్రికి రష్యా ప్రధాని స్వాగతం

వాటి సరళిపైనే శిఖరాగ్రసభ పురోగతి ఆధారపడి వున్నదని అభిజ్ఞవర్గాలవారి వ్యాఖ్య

తాష్కెంట్, జనవరి 5—

ప్రెసిడెంట్ అయూబ్, ప్రధాని శాస్త్రి నేటి ఉదయం "తటస్థభవనం"లో సమావేశమై ఇండో-పాక్ సమస్యలపై తమ సంభాషణలను కొనసాగించారు.

ఇది అత్యంత కీలకమైన సమావేశమని, దీనిపైనే శిఖరాగ్రసభ భవితవ్యం ఆధారపడి వుంటుందని అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ సమావేశం దాదాపు గంటసేపు జరిగింది. దానిలో రెండుపక్షాల తరఫున సలహాదారులెవరూ పాల్గొనలేదు.

తటస్థ భవనానికి తాను బస చేస్తున్న భవనం నుంచి శ్రీ శాస్త్రి నడచి వచ్చారు. అరనిమిషం ముందుగానే ప్రెసిడెంట్ అయూబ్ కారులో అక్కడకు వచ్చారు.

ఆలస్యంగా వచ్చినందుకు క్షమించవలసిందిగా శ్రీ శాస్త్రి అయూబ్‌ను హిందీలో కోరారు.

అయూబ్‌ఖాన్ హిందుస్థానీలో ఈ క్రింది సమాధానం చెప్పారు: "మీరు సరియైన టైమ్‌కే వచ్చారు. నేను ఇప్పుడే వచ్చాను."

ఈ నాయకులిరువురూ కరచాలనం చేసుకొన్న తర్వాత కలసి పై అంతస్థుకు నడచి వెళ్ళారు. వారిరువురూ పై అంతస్థులో బల్ల వద్ద ఆసీనులైనారు. వారి సలహాదారులెవరూ హాజరుకాలేదు.

నేటి చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగినట్టు భావిస్తున్నారు.

తాష్కెంట్ సమావేశాన్ని ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించడానికి వినియోగించడం అవసరమన్న అభిప్రాయాన్ని నాయకులిద్దరు వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

ఇండో-పాకిస్తానీ చర్చలు కొంత క్లిష్టదశలో పడినవని, ఎజెండా విషయంలో ప్రతిష్ఠంభన ఏర్పడినదని పశ్చిమ రాజ్యాల పత్రికలలో వెలువడిన వార్తలు నిజంకావని అభిజ్ఞ వర్గాల వారిక్కడ తెలిపారు.

ఎజెండా వుండడానికి ఇండియా అభ్యంతరం చెప్పలేదని, ఎజెండా అవసరం లేకుండా కూడా చర్చలు సాగించవచ్చునని మాత్రం సూచించినదని వారన్నారు.

అయితే త్వరలో ఎజెండా వుండాలని నిర్ణయమైనదన్నారు.

గురువారం తిరిగి సమావేశం

శాస్త్రి, అయూబ్‌లు తిరిగి రేపు సమావేశం కానున్నారు.

నిన్న సాయంత్రం సోవియెట్ ప్రధాని కోసిగిన్ శిఖరాగ్ర సమావేశాన్ని లాంఛనంగా ప్రారంభించిన తర్వాత వారిరువురూ రహస్య సమావేశం జరపడం ఇది రెండవసారి.

శాస్త్రి, అయూబ్‌లు నిన్నరాత్రి ముందుగా అనుకోకుండా రహస్య సమావేశం జరిపారు.

నేటి ఉదయం జరిగిన సమావేశం అత్యంత ప్రధానమైనదని ఇక్కడ భావిస్తున్నారు. అగ్రనాయక చర్చల భవిష్యత్తు ఈ సమావేశంపై ఆధారపడి వుంటుందని అనుకొంటున్నారు.

ప్రధాని శాస్త్రి ఇవాళ తిరిగి ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొనగలరని అనుకొంటున్నారు.

శిఖరాగ్ర సభపట్ల తాష్కెంట్ ప్రజల ఆసక్తి

ఇక్కడ జరుగుతున్న ఇండో-పాక్ శిఖరాగ్ర సభపట్ల తాష్కెంట్ ప్రజలు అత్యంత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్నారు.

ఈ సమావేశం వార్తలను తెలుసుకొనడానికి ప్రజలు రేడియోలదగ్గర, టెలివిజన్‌ల వద్ద గుంపులు, గుంపులుగా నిలబడుతున్నారు.

ప్రధాని కోసిగిన్‌తో లాల్‌బహదూర్ భేటీ

మంగళవారం రాత్రి రెండు గంటలపాటు చర్చలు

తాష్కెంట్, జనవరి 5— ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తో నిన్న రాత్రి దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

వారు నిన్న ఇక్కడ ప్రారంభమైన ఇండో-పాకిస్తాన్ శిఖరాగ్ర సంభాషణలను గురించి సుదీర్ఘమైన చర్చలు జరిపారని భారతప్రతినిధి చెప్పారు.

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రత్యేక దూత హరిమన్‌తో గత ఆదివారం నాడు శ్రీ శాస్త్రి సమావేశాన్ని దృష్టిలో వుంచుకొని వారు వియత్నాం పరిస్థితిపై చర్చించారా అని ప్రశ్నించగా "ఆ విషయం తాను చెప్పకూడదని" భారత ప్రతినిధి తెలియజేశారు.

మాలినోవిస్కీతో శ్రీ చావన్ భేటీ

తాష్కెంట్, జనవరి 5—ఇండియా రక్షణ మంత్రి శ్రీ చావన్ నేడు రష్యా రక్షణ మంత్రి మార్షల్ మాలినోవిస్కీని కలుసుకున్నారు.

వారు స్నేహపూర్వకంగా సంభాషణలు జరిపారు.

చర్చల సాఫల్యానికి ప్రకృతి సహితం సుముఖత

న్యూఢిల్లీ, జనవరి 5— మొత్తం తాష్కెంట్ శాస్త్రి-అయూబ్ చర్చలు ఫలప్రదం కావాలని అభిలషిస్తున్నది. ఇందుకు ప్రకృతి కూడా అనుకూలంగా వున్నది. ప్రతి ఏడాది ఈ రోజులలో మంచుకు, వర్షానికి అలవాటు పడిన తాష్కెంట్ ప్రజలు ఈసారి ఎండవేడిమిని అనుభవిస్తున్నారు.

శిఖరాగ్రసభపట్ల తాష్కెంట్ ప్రజలు అత్యంత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నారని సోవియెట్ వార్తా సంస్థ ఎపిఎన్ తెలియజేస్తున్నది.

వార్తాపత్రికలు విపరీతంగా అమ్ముడుపోతున్నాయి. వార్తల కోసం రేడియోల వద్ద ప్రజలు గుంపులు, గుంపులుగా వుంటున్నారు.

ఇండో-పాక్ మంత్రుల అధికారుల రహస్య సమావేశం

తాష్కెంట్, జనవరి 5—ఇండియా, పాకిస్తాన్ మంత్రులు, అధికారులు నేటి మధ్యాహ్నం ఇక్కడ తొలిసారిగా ప్రయివేటు సమావేశం జరిపారు.

ఈ సమావేశంలో ఇండియా తరఫున విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్, రక్షణ మంత్రి శ్రీ చావన్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా లు పాల్గొన్నారు.

పాకిస్తాన్ తరఫున విదేశాంగ మంత్రి భుట్టో, వాణిజ్యమంత్రి, రక్షణ విషయాలలో పాక్ అధ్యక్షుని సలహాదారు ఘులాంఫరూక్, సమాచార మంత్రి షహబుద్దీన్, విదేశాంగ శాఖ కార్యదర్శి అజీజ్ అహమ్మద్ లు పాల్గొన్నారు.

సందూరు తాలూకాలో వచ్చే ఖరీఫ్ పంట కాలంలో దాదాపు అయిదువేల ఎకరాలను [illegible] సాగు కిందకు తీసికొని [illegible] వస్తారు.

క్షామ నివారణకు దేశవ్యాప్తంగా కృషి

అనంతపురం సభలో ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) అనంతపురం, జనవరి 5—

దేశంలోని అన్ని ప్రాంతాలలో క్షామ నివారణకు జాతీయ పథకం అవసరమని, చతుర్థ పంచవర్ష ప్రణాళికలో కేంద్రం ఇందుకు ఏర్పాటు చేయగలదన్న ఆశాభావాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విన్న ఇక్కడ వ్యక్తపరచారు.

లెవీపద్ధతిపై ధాన్యసేకరణను అమలు వరపడం ప్రభుత్వం విడనాడదని, దుర్భిక్ష ప్రాంతాలలో కూడా బాగా పంటలువండిన చోట్ల ధాన్యసేకరణను అమలు జరుపుతామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వనిధానానికి వ్యతిరేకమైన వాతావరణం సృష్టించవద్దని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

క్షామ నివారణకు జాతీయ పథకం రూపొందించే విషయంలో మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలతో తాను సంప్రతించానన్నారు.

అనంతపురం జిల్లాలో సహాయ కార్యక్రమాలకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, జిల్లా పరిషత్ సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెపుతూ ఆయన అన్నారు.

శాశ్వతంగా ఉండే కార్యక్రమాలను చేపట్టడం అవసరమని ఆయన అన్నారు. భూమి వాలునుబట్టి గట్లు పోసే మరొక డివిజన్ త్వరలో ఈ జిల్లాలో ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.

కేంద్రం నుంచి తగినంతగా సహాయం లభిస్తే ఆంధ్రప్రదేశ్ తన నీటి పారుదల పథకాలను పూర్తిచేసికొని మరి మూడు సంవత్సరాలలో దక్షిణాది కంతటికి ఆహార ధాన్యాలు సరఫరాచేయగలదని ఆయన అన్నారు. ఆహార సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వంతో అందరూ సహకరించాలని దీనిని రాజకీయ సమస్యగా తయారు చేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి మేజర్ పంచాయతీలో చౌకడిపో

జిల్లాలోని ప్రతి మేజర్ పంచాయతీలోను రేషన్ దుకాణాలు ప్రారంభిస్తారని ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అవసరమైన ప్రజలకు కంట్రోలు ధరకు తిండిగింజలు లభించాలన్నారు. ఆహార ధాన్యాల విషయంలో ఇతర రాష్ట్రాలతో అక్రమవ్యాపారం జరుగరాదని ప్రజలు నిశ్చయిస్తే వారు ఆటొంగ వ్యాపారాన్ని అరికట్టగలరన్నారు. ఆహారధాన్యాలలో దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి తోడ్పడేవారిని ప్రోత్సహించే విషయం 11వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించగలమన్నారు.

తుంగభద్ర కాల్వ కింద లక్ష ఎకరాలకు నీరు

వచ్చే జూన్ నాటికి తుంగభద్ర కాల్వ కింద లక్ష ఎకరాలకు నీరు లభించగలదని ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఋణ సౌకర్యాలు వినియోగించుకోవడానికి రైతులు ఆయకట్టును తయారుచేయాలని ఆయన కోరారు.

మైసూరుకు నాలుగువేల టన్నుల బియ్యం సరఫరా

ఈ నెలలో మైసూరుకు నాలుగువేల టన్నుల బియ్యం సప్లయి చేస్తామని, కేరళకుకూడా ప్రధాని కోరిన విధంగా బియ్యం సరఫరా చేస్తామని ఆయన చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

మెట్ట ప్రాంతాలలో భారీ తరహా బావుల త్రవ్వకానికి కేంద్ర సహాయం కోరవచ్చు

(మిగతా 4 వ పేజీలో)

శాస్త్రి - అయూబ్‌ల పరామర్శ

తాష్కెంట్, జనవరి 5— ప్రధాని శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్‌ల మధ్య నేటి ఉదయం ఇక్కడ రెండవ సమావేశం జరిగింది. సమావేశ భవనానికి అయూబ్ కంటె అరనిమిషం ఆలస్యంగా వచ్చినందుకు హిందీలో క్షమించవలసిందిగా శ్రీ శాస్త్రి కోరారు.

దానికి అయూబ్ హిందూస్థానీలో సమాధానంచెబుతూ "అలా అనకండి, మీరు సరిగానే వచ్చారు. నేను వచ్చింది ఇప్పుడే" అని అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రితో ప్రెసిడెంట్ అయూబ్

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత బత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్లునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సౌరవ సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికి మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము అర్హ కంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greams' Advtg.

1966 జనవరి 6 గురువారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
పుష్య శుద్ధ చతుర్దశి
చతుర్దశి సా॥ 2-00 వృశ్చికరాశి • ఉ॥ 3-14
ఆరుద్ర తె॥ 5-50
వర్జ్యం సా॥ 3-47 నుంచి 5-13 వరకు

● ● ●

1966 జనవరి 7 శుక్రవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
పుష్య పూర్ణిమ
పూర్ణిమ . వ॥ 10-46 పునర్వసు తె॥ 3-06
వర్జ్యం . సా॥ 4-28 నుంచి 5-53 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తాష్కెంట్ ధోరణులు

తాష్కెంట్ చర్చలు సుహృద్భావపూర్వక వాతావరణంలోనే ప్రారంభమైనాయి. ఇది శుభ సూచనే. కాని, ఒక్క కోయిల రాక వసంతాగమనం కానట్టు, ఒక్కనాటి సుహృద్భావం అన్ని సమస్యల పరిష్కార సాధన కాదు.

కాశ్మీర్ సమస్యే ఇండో-పాక్ వివాదాలన్నింటికీ మూలం. అందువల్ల దానికి ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి తాష్కెంట్ సమావేశంలో ప్రధానంగా కృషి జరగడం సహజమే!

కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమని, దీనికి తిరుగులేదని ఇండియా వాదం. కాశ్మీర్ భావిప్రతిపత్తిని కాశ్మీర్ ప్రజలే స్వచ్ఛందంగా నిర్ణయించుకోవాలని పాకిస్తాన్ వాదం.

పరస్పర విరుద్ధమైన ఈ వాదాలమధ్య, ఏదో ఒక పక్షం తన పట్టుదలను సడలించుకొనకపోతే, సామరస్యం పొసగబోదు. ఈ విషయం తాష్కెంట్ సమావేశాన్ని ఏర్పాటుచేసిన సోవియెట్ ప్రధానికి పూర్తిగా తెలుసు.

కాశ్మీర్ విషయంలో పాశ్చాత్య రాజ్యాల వైఖరికి భిన్నమైన వైఖరి జరుగుతున్నా, ఇంతవరకు సోవియెట్ యూనియన్ ప్రదర్శించింది. ఇప్పటి దాని ప్రధాని కోసిగిన్ మాత్రమే కాక, వెనకటి ప్రధానులు కృశ్చెవ్, బుల్గానిన్‌లుకూడా కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమని స్పష్టంగా ప్రకటించారు.

తాష్కెంట్ సమావేశాన్ని తాము ఏర్పాటు చేసినామన్న కారణాన్ని పురస్కరించుకుని, ఆ సమావేశ వైఫల్యం తమ ప్రతిష్ఠకు భంగం కావచ్చునన్న భయాన్ని పురస్కరించుకుని, తమ పూర్వపు వైఖరికి భిన్నమైన దాన్ని ఈనాడు ప్రధాని కోసిగిన్ అవలంబించగలరా? ఇంతే చేస్తే, దానివల్ల పాకిస్తాన్ మైత్రి తమకు లభించడం సందేహాస్పదమైనా, భారతదేశం స్నేహాన్ని, సౌహార్దాన్ని కోల్పోవడంమాత్రం నిశ్చయం కాదా?

ఈనాడుకూడా ఆగ్నేయ ఆసియా రక్షణ సంధిలో, మధ్య ప్రాచ్య రక్షణసంధిలో భాగస్వామిగా పాకిస్తాన్ సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా పాశ్చాత్య రాజ్యాలతో చేతులు కలుపుతున్నది. ఈనాడుకూడా అమెరికాతో దాని పరస్పర రక్షణసంధి అమలులో వున్నది. ఈనాడుకూడా అమెరికా సైనిక స్థావరాలు దాని భూభాగాలలో వున్నాయి. ఈనాడు కూడా రష్యాకు వ్యతిరేకంగా చైనాతో చెలిమి చేయడానికి అది తాపత్రయపడుతున్నది. ఈ నగ్న సత్యాలను సోవియెట్ ప్రధాని ఎలా కాదనగలరు?

అయినా, కాశ్మీర్ సమస్యను ఏదో ఒక విధంగా పరిష్కరించడానికి తొడ్పడవలెనన్న ప్రబలాకాంక్షతోనే సోవియెట్ ప్రధాని చొరవ చేసి, తాష్కెంట్ చర్చల ప్రారంభానికి చర్యలు గైకొన్నారనడం విస్పష్ట విషయమే. ఆ "ఏదో ఒక విధం" ఏది అనేదే ఇప్పుడు ఎవరైనా వేసుకోవలసిన ప్రశ్న.

"మీ సమస్యలను మీరే పరిష్కరించుకోవాలి" అని మొన్న ప్రధాని కోసిగిన్ ఇండియా, పాకిస్తాన్ నాయకులకు చెప్పివుండవచ్చు. అయినా, వివాద పరిష్కారానికి తాను ప్రత్యక్షంగానే ఎంతో కొంత దోహదమివ్వగోరకపోతే, ఇండియా, పాకిస్తాన్ నాయకులకు స్వాగత మిచ్చిన తర్వాత మాస్కోకు తిరిగి వెళ్ళక, ఆయన తాష్కెంట్‌లో ఆగవలసిన పని లేదుగదా?

పరిష్కారానికి ఏదో ఒక ఫుట్టంలో, ఏదో ఒక మార్గాన్ని సోవియెట్ ప్రధాని సూచించడం సంభవమని తీర్మానించుకుంటే, ఆ మార్గం ప్రస్తుతపు యుద్ధవిరమణరేఖ ప్రాతిపదికగా కాశ్మీర్‌ను విభజించుకొనమనడం కాగలదా? లేక, సిక్కిం, భూటాన్‌ల నమూనాపై కాశ్మీర్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించగుననడం కాగలదా?

ఈ రెండవ ప్రతిపాదనే సోవియెట్ ప్రధానిద్వారా జరగవచ్చునని తాష్కెంట్ నుంచి వస్తున్న కొన్ని ఊహాగానాలు సూచిస్తున్నాయి. వీటిలో ఏమైనా నిజం వుంటే, భారత ప్రధాని ఈ ప్రతిపాదనకు సమ్మతించలేరని నిశ్చయంగా చెప్పవచ్చు. కాశ్మీర్‌ను ఒక సిక్కింగానో, భూటాన్‌గానో చేయడానికి సమ్మతిస్తే, నాగ ప్రాంతం విషయంలో అంతే చేయవలసి రాదా? తారాసింగ్‌ను పోలిన శిఖ్ఖు నాయకులు సయితం అంతే కోరరా?

ప్రస్తుతం "ఆజాద్ కాశ్మీర్"గా చెల్లుతున్న దానిపై పాకిస్తాన్‌కు నైతికంగా ఎట్టి అధికారం లేకపోయినా, ఆ ప్రాంతం దానికి శాశ్వతంగా సంక్రమించే ప్రాతిపదికపై కాశ్మీర్ వివాద పరిష్కారాన్ని మన మొదటి ప్రధాని నెహ్రూ ఒకప్పుడు సూచించివున్నారు. ఇప్పటికైనా ఇది వినా పరిష్కారానికి మరొక మార్గం లేదేమో!

ఇండియా, పాకిస్తాన్‌ల శిఖరాగ్ర సభ ప్రారంభంలో సోవియెట్ ప్రధాని కోసిగిన్ హెచ్చరించినట్టు, మొత్తం మానవాళి దృక్కులు తాష్కెంట్‌పై ప్రస్తుతం కేంద్రీకృతమై వున్నా, ప్రస్తుతాన్ని మించి భవిష్యత్తుకు ప్రాధాన్యం వున్నదని గుర్తించాలి. భవిష్యత్తుకు హానికరమైన—లజ్జాకరమైన—పరిష్కారం ఎంతమాత్రం వాంఛనీయం కాదు.

తాష్కెంట్‌లో ఉభయ పక్షాలకు గౌరవప్రదమైన ఒడంబడిక కుదిరితే సంతోషమే! లేకపోయినా, తాష్కెంట్ చర్చలు విఫలమైపోయినట్టుగా భావించ నక్కరలేదు. అక్కడ ప్రారంభమైన ముఖాముఖి చర్చలు ఇతరచోట్ల కొనసాగవచ్చు. సాయుధ బలప్రయోగం ద్వారాకాక సామరస్యపూర్వక చర్చలద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకొనవలెనన్న ధోరణిని ఉభయ పక్షాలు ప్రదర్శిస్తే, ఈనాడు కాకపోతే, మరొకనాటికైనా ఉభయులకు గౌరవప్రదమైన పరిష్కార మార్గం కనబడకపోదు.

కీడులో మేలు

ఇండో-చైనాలో "భూత" నామ సంవత్సరం వెళ్లి, "సర్ప" నామ సంవత్సరం ఈ మధ్యనే ప్రవేశించిందట. భూతం ఎంతగా పట్టి పీడించినా, సర్పంకంటె అది కొంత మెరుగట. పాలుపోసి పెంచేవానినే కాటు వేసే తుచ్ఛపుపనికి పామువలె భూతం పాల్పడదట!

"సంవత్సరాలకు ఈ పాడుపేర్లు పెట్టుకొనడమేమిటి? ఈ పేర్లనుబట్టి కాలం నడుస్తుందని భావించడ మేమిటి?" అని మనం విస్తుపోనక్కరలేదు.

మనమైనా విరోధి, వికృతి, ఖర, దుర్ముఖి, వికారి, క్రోధి, పరాభవ, రాక్షస, రౌద్రి, దుర్మతి, రుధిరోద్గారి, రక్తాక్షి మొదలైన పేర్లను మన సంవత్సరాలకు పెట్టుకోలేదా? ఇప్పుడు నడుస్తున్న విశ్వావసు నామ సంవత్సరం త్వరలో ముగిసి, పరాభవ నామ సంవత్సరం ప్రవేశించగానే మనకు ఎన్నో పరాభవాలు తప్పవని మన ఛాందసపు పండితులు అప్పుడే జ్యోతిషం చెప్పడంలేదా?

వైజ్ఞానిక రంగంలో పురోగమించినా, ఆధునిక రాజ్యంగా చెల్లుతున్నా, జపాన్‌లోకూడా ఇట్టి మూఢ విశ్వాసాలు లేకపోలేదు. వారి పంచాంగం ప్రకారం ఈ మధ్యనే వారికి "అగ్ని-అశ్వం" అనే సంవత్సరం ప్రవేశించింది. ఈ సంవత్సరంలో పుట్టిన ఆడపిల్లలు తమ భర్తలను నిలువునా చంపే ప్రమాదం వున్నదట! ఇందువల్ల ఈ యేడు పుట్టే బాలికలకు వివాహాలు జరగడం చాలా కష్టమట! మౌఢ్యాలు ఎన్ని వెర్రితలలనైనా వేయగలవనడానికి ఇది మరొక గట్టి నిదర్శనం కాదా?

అయితే, ప్రతి కీడులో ఒక మేలు వున్నట్టు, ఈ మౌఢ్యంవల్ల కూడా జపాన్ కొంతలాభం పొందగలదేమో! ఆడపిల్లలు కలిగితే, వారికి కల్యాణప్రాప్తి లేదన్న భయంతో జపాన్‌లో పెక్కుమంది ఈ సంవత్సరం అసలు బిడ్డలను కనకపోవచ్చునట!

పరాభవాలను ఎందుకు తెచ్చుకోవాలని వచ్చే సంవత్సరంలో మనదేశంలో ప్రతి ఒక్కరు శాంతంగా, సౌమ్యంగా ప్రవర్తిస్తే, మన మూఢవిశ్వాసంవల్ల మనకు కూడా కొంత సత్ప్రయోజనమే కలుగుతుంది.

ప్రపంచ రాజకీయాలు

జాన్సన్ కొత్త ఎత్తుగడ: మెంజిస్
జాతి విద్వేషం: స్పానిష్ కవి ఆవేదన

వియత్నామ్‌లో శాంతిసాధనకు ప్రెసిడెంట్ జాన్సన్ ప్రయత్నిస్తున్నారన్న వార్తలపై ఇటీవల చాలా ప్రచారం జరుగుతున్నది. తన విధానాలపట్ల ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోను ఎంతఅసంతృప్తివున్నదో జాన్సన్ కూడా అవగాహన చేసుకున్నట్టు దీన్నిబట్టి అర్థమవుతున్నది. అందువల్లనే, ఏదో "కళ్ళుకప్పుడుపు" శాంతి ప్రయత్నాలు చేసి, తానుకూడా శాంతికాముకుడనేనని ప్రపంచానికి నిరూపించుకోవాలని ఆయన తాపత్రయం.

ఇది కేవలం రాజనీతి ఎత్తుగడ అని ప్రపంచానికి తెలియదని ఆయన అభిప్రాయమేమో! తన శాంతిప్రయత్నం విఫలమైతే, తిరిగి వియత్నామ్‌పై బాంబుదాడిచేయడానికి ఆయన ఉద్యుక్తుడు కాగలడు.

క్రిస్మస్‌కు పూర్వం వాషింగ్టన్ వెళ్ళిన బ్రిటిష్ ప్రధాని విల్సన్ అక్కడ తాను ఏమి మాట్లాడిందీ బ్రిటిష్ ప్రజలకు వివరించలేదు. అయితే, వాషింగ్టన్‌లో ఆయన శాంతిని గురించే చర్చించినట్టు చెప్పబడుతున్నది. వియత్నామ్‌పై అమెరికన్ బాంబు ప్రయోగం ఆగిపోవడానికి విల్సన్ శాంతి రాయబారమే కారణమని చెప్పడమే ఈ వార్తల అంతర్యం. విల్సన్ వాదనా నైపుణ్యం, రాజనీతిజ్ఞత జాన్సన్‌ను మిక్కుటంగా ఆకర్షించినవని కూడా ఈ వార్తల తాత్పర్యం.

అయితే, వాషింగ్టన్‌లో విల్సన్ ఏమి మాట్లాడి వుంటాడని ఊహాగానం జరుగుతున్నది. వియత్నామ్‌కు తన నాయకత్వాన కామన్‌వెల్త్ ప్రధానుల రాయబార వర్గాన్ని పంపాలని విల్సన్ వెనుక ఒకసారి ప్రతిపాదించి, విఫలుడైనాడు. ఊహాగానమైన వాషింగ్టన్‌లో కూడా ఆయన అలాంటి ప్రతిపాదన చేసివుంటాడని భావించబడుతున్నది.

కాగా, జాన్సన్ చేసే శాంతి ప్రతిపాదనలకు కూడా విల్సన్ ప్రతిపాదనలకువట్టినగతే పట్టవచ్చు తనవట్ల నమ్మకాన్ని పెంపొందించుకొనడానికి జాన్సన్ ఇంకా ఎంతో కృషిచేయవలసి వున్నది.

మెంజిస్ జాతి విద్వేషం

ఆస్ట్రేలియాలో ఆదివాసుల సంఖ్య చాలా స్వల్పంగా వుండడం అదృష్టమనే భావించాలి లేకపోతే, ఆస్ట్రేలియా కూడా ఆసియాలో మరొక దక్షిణాఫ్రికా అయి వుండేది

ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజిస్ లండన్ వచ్చినప్పుడెల్లా ఆయన చేసే ప్రసంగాలు, వ్యాఖ్యలు వర్ణజాతుల ప్రజలకు అసంతృప్తి, ఆగ్రహం కలిగిస్తూ వుంటాయి. రొడీషియా సమస్యపై కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరపాలని నైజీరియా ప్రధాని చేసిన ప్రకటనపై శ్రీ మెంజిస్ ఇటీవల చేసిన వ్యాఖ్య ఆఫ్రికన్ ప్రజల పట్ల ఆయనకు గల ద్వేషభావానికి నిదర్శనం.

అలాంటి సమావేశం వల్ల రొడీషియా సమస్య

లండన్ లేఖ
పాలా పైక్రింగ్

పరిష్కారం కాదన్న శ్రీ మెంజిస్ అభిప్రాయంతో ఏకీభవించవచ్చు. అయితే, ఇందుకు ఆయన చెబుతున్న కారణం వేరు. ఆఫ్రికన్‌లపైనే ఆయన ఈ బాధ్యతను వేస్తున్నాడు. రొడీషియాలో వారు హింసా ప్రయోగానికి కృతనిశ్చయులై వున్నట్టు ఆయన చెబుతున్నాడు. ఆయన వెలిబుచ్చిన భావాలవల్ల రొడీషియాలో ఆఫ్రికన్‌లకు, యూరపియన్‌లకు మధ్య విద్వేషం మరింత పెరగడానికే అవకాశం కలుగుతుంది.

అలాంటి పద్ధతిలో ఆలోచిస్తున్న మెంజిస్ ప్రభుత్వం వియత్నామ్‌లో అమెరికా విధానాన్ని బలపరుస్తున్నదంటే ఆశ్చర్యంలేదు. జాన్సన్ అనుసరిస్తున్న విధానం వియత్నామ్‌లో శాంతికి దోహదంచేస్తుందని చెప్పడానికి బ్రిటిష్, అమెరికన్ వర్గాలే సంకోచిస్తుండగా, ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి శ్రీ పాల్ హాస్లక్ ఇటీవల పత్రికావిలేకరులతో ప్రసంగిస్తూ, వియత్నాంగ్‌గెరిల్లాలుసుదీర్ఘమైన పోరాటాన్ని వాంఛిస్తున్నట్టు చెప్పాడు. ఈయుద్ధం ఎంత క్లిష్టమైనదోనన్న విషయం ఆస్ట్రేలియాకు బాగాఅర్థమైనదని ఆయన అన్నాడు. వియత్నాంలో తమ సేనలను పెంచే విషయం వచ్చే యేడాది పరిశీలించగలమని ఆయన చెప్పాడు.

ఫాసిస్ట్ ఫ్రాంకో పరిపాలనలో

ఇటీవల స్పానిష్‌కవి బ్లాస్‌డి ఒటెరో వ్రాసిన కొన్ని పద్యాలను చదివాను. ఆసియా, ఆఫ్రికాలలో జరుగుతున్న జాతీయ పోరాటాలను గురించే ఆలోచిస్తున్న మనకు యూరప్‌లోనే ఒకదేశం నియంతృత్వం ఇనుపపాదాల కింద నలిగిపోతున్నదన్న విషయం జ్ఞాపకం రావడంలేదు. స్పెయిన్‌లో ప్రజలు మసలుతున్న బాధలను ఈ కవి చక్కగా చర్చించాడు. ఆయన ఇప్పటికీ స్పెయిన్‌లోనే వుంటున్నాడు. ఆయన రచనలను అక్కడి ప్రభుత్వం "నెన్నాడు" చేస్తున్నది. ఆయనపై ప్రభుత్వం పోలీసులు నిగాచేసి వున్నాడు ఏక్షణంలోనైనా ఆయన అరెస్టు కావచ్చు. ఆయన రచనలు ఎక్కువగా ఫ్రాన్సులో ప్రచురించబడుతున్నాయి.

ఆయనమాత్రం తాను స్పెయిన్‌ను వదలి రారూడదని నిశ్చయించుకున్నాడు. తన ప్రజల మధ్య వారి కష్టాలలో, కన్నీటిలో భాగం పంచుకోవాలని ఆయన వుద్దేశ్యం.

ఆయన వ్రాసిన గేయాలలోని కొన్ని పాదాలు హృదయానికి హత్తుకపోయేటట్టు వున్నాయి.—వాటి భావమిది.

"స్పానిష్ ప్రజల బాధ గాథలను మరచిపోవడానికి నిద్రించండి.'

"స్పెయిన్‌కు నవజీవనం ప్రసాదించడానికి జీవించండి."

'స్పెయిన్ విముక్తికి పోరాడండి."

హృదయానికి సూటిగా తగిలే ఇలాంటి భావాలతో గేయాలు వ్రాసేకవులున్నంతవరకు ప్రజోద్యమాలకు చావులేదు!

తాష్కెంట్ సభపట్ల రష్యన్ పౌరుల ఆసక్తి

తాష్కెంట్, జనవరి 5 — తాష్కెంట్ శిఖరాగ్ర సభ ప్రారంభ సమావేశాన్ని రోట్లాది సోవియెట్ పౌరులు నిన్న రాత్రి తమ టెలివిజన్ పెట్టెలో చూశారు

వారు కోసిగిన్, శాస్త్రి, అయూబ్‌ల ప్రసంగాలను విన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలన్న దృష్టితో శాస్త్రి, అయూబ్‌ల సమావేశాన్ని సోవియెట్ యూనియన్ ఏర్పాటు చేసినందుకు చెకోస్లొవాకియా, బల్గేరియా, యుగోస్లావియాల వంటి సోషలిస్టు దేశాల పత్రికలన్నీ హర్షం వెలిబుచ్చాయి.

జనవాక్యం

శిల్పశాస్త్ర గ్రంథాలయం: వ్రాతప్రతులకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల మహాసంఘం వారు ప్రాచీన మహాశిల్పుల పేర్లు వారి సంక్షిప్తచరిత్రసేకరించి గ్రంథరూపంగాప్రకటించడానికి, శిల్పశాస్త్ర గ్రంథాలు ఏ భాషలో వున్నా సేకరించి ఒక ప్రత్యేక శిల్ప శాస్త్ర గ్రంథాలయం తత్వానంద శిల్పాశ్రమంలో ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. వివిధభాషలలో శిల్పశాస్త్ర గ్రంథాలపేర్లు, వాటి ఖరీదు, అవి దొరకే చిరునామాలు వివరంగా ఈ కింది చిరునామాకుతెలుపగోరుతున్నాను. శిల్పశాస్త్రగ్రంథాలు, అప్పయినవికాని, వ్రాతప్రతులుగాని, తాళపత్ర గ్రంథాలుగాని ఉన్నవారు వాటినిశిల్పశాస్త్రగ్రంథాలయానికిదానం చేయగోరుతున్నాను. అలాంటిన ప్రతులను అత్యంతశ్రద్ధతో కాపాడి ఆ శాస్త్రంలో పరిశోధన లేక మనంచేసేవారికి అందుబాటులో ఉంచుతాము.

సిద్ధాపూరు నాగభూషణాచార్యులు,
అధ్యక్షుడు,
ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల మహాసంఘం,
మంగళగిరి, గుంటూరు జిల్లా.

మారుతున్న వ్యక్తి

తాష్కెంట్ సమావేశకర్త
శ్రీ అలెక్సి కోసిగిన్

నేడు యావత్ప్రపంచం దృష్టి తాష్కెంటు సమావేశంపైన, దాని ఏర్పాటుకు కారకుడైన కోసిగిన్ మీద వున్నది. గత సెప్టెంబర్‌లో పరస్పరం ప్రత్యక్షంగాయుద్ధంచేసుకున్న ఇండియా, పాకిస్తాన్‌లకు నాయకత్వం వహిస్తున్న ప్రధాని శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌లకు మధ్య సయోధ్యను సాధించడంలో కోసిగిన్ రాజనీతి ఎంతవరకు సఫలం కాగలదో చూడాలని ప్రపంచం కుతూహలపడుతున్నది.

తాష్కెంట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ కోసిగిన్ చేసిన ప్రసంగం ఆయన శాంతి ప్రయత్నానికి నిదర్శనం కాగలదు.

ఆవేశ పడకుండా, ఆలోచనాపూర్వకమైన దృష్టితో సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడంలో నేర్పు గలవాడని పేరు పొందిన అలెక్సీ నికొలయేవిచ్ కోసిగిన్ ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం స్టాలిన్ హయాంలోని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులందరికంటె చిన్నవాడు.

టెక్స్‌టైల్ ఇంజనీర్ అయిన కోసిగిన్ రష్యన్ పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడగలడని గ్రహించిన మార్షల్ స్టాలిన్ ఆయనకు 1940 లో రష్యా ఉప ప్రధాని పదవితో పాటు లఘు పరిశ్రమల మంత్రిత్వశాఖను కూడా అప్పగించాడు. రష్యాలో వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో శ్రీ కోసిగిన్ కీలక పాత్రను వహించాడు.

స్టాలిన్ మరణానంతరం జరిగిన మార్పులకుకూడా కోసిగిన్ తట్టుకున్నాడు. 1952 లో ఆయనను సుప్రీం సోవియెట్ ప్రెసిడియం సభ్యుడుగా కృశ్చెవ్ నియమించాడు. (ఈ ప్రెసిడియం పొలిట్‌బ్యూరోకు మారుగా ఏర్పడిన సంఘం)

నిత్యజీవితావశ్యక వస్తువుల ఉత్పత్తిలో సోవియెట్ రష్యాకూడా అమెరికా ప్రమాణాన్ని అందుకోవాలని కృశ్చెవ్ నిర్ణయించి, అందుకు ప్రత్యేక శాఖను సృష్టించినప్పుడు, ఆ బాధ్యతా నిర్వహణకు అర్హుడుగా కోసిగిన్‌నే ఎన్నుకొన్నాడు.

ఈ బాధ్యతను సమర్థంగా-సంతృప్తికరంగా - నిర్వహించి నందుకు ప్రతిఫలంగా 1960 లో ఆయనను రష్యా ప్రథమ ఉప ప్రధాని పదవి వరించింది.

1964 అక్టోబర్‌లో కృశ్చెవ్ ప్రధాని పదవీ విరమణ చేయవలసి వచ్చినప్పుడు ఆయనకు వారసుడుగా కోసిగిన్ నియమింపబడ్డాడు.

కృశ్చెవ్‌లో వున్న కొన్ని లోపాలు-తొందరపాటు, మితిమీరిన ఆవేశం, ఒళ్లు తెలియని ఆగ్రహంలో వరనిండ-ఈయనలో లేనందున, రష్యా అంతర్జాతీయ సంబంధాలలో కృశ్చెవ్ హయంలో జరిగిన కొన్ని పొరపాట్లను కోసిగిన్ సవరించ గలిగాడు.

శ్రీ కోసిగిన్ 1904 లో లెనిన్‌గ్రాడ్‌లోనిఒకకార్మికకుటుంబంలోజన్మించాడు. 1919 లో ఆయన "రెడ్‌ఆర్మీ" లో చేరి, రష్యాలో జరిగిన అంతర్యుద్ధంలో పాల్గొన్నాడు. 1927 లో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరాడు.

రష్యాలో అరుదుగాయివ్వబడే రెండు అత్యున్నతమైన బిరుదులు- ఆర్డర్ ఆఫ్ లెనిన్, హీరో ఆఫ్ సోషలిస్టు లేబర్- ఆయనకు ప్రదానం చేయబడ్డాయి.

పరిపాలనా దక్షుడుగా పేరుపొందిన కోసిగిన్ వయస్సు 61 సంవత్సరాలు.

—టి

సోవియెట్ సమానత్వం
తాష్కెంట్ సభలో

తాష్కెంట్, జనవరి 5 — తాష్కెంట్ శిఖరాగ్ర సభలో తాను చేసిన ప్రారంభోపన్యాసంలో కూడా సోవియెట్ ప్రధాని కోసిగిన్ ఇండియా, పాకిస్తాన్‌లను సరిసమానంగా పరిగణిస్తూ తమ తటస్థ వైఖరిని చాటుకున్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లను పేరు పెట్టి మొత్తం 24 సార్లు ఆయన ప్రస్తావించారు.

వీటిలో పన్నెండు సార్లు ఇండియా పేరు ముందురాగా, మిగతా పన్నెండు సార్లు పాకిస్తాన్ పేరు ముందు వచ్చింది.

పలయా కారపు బల్లపర ప్రధాని కోసిగిన్ మధ్యలో కూర్చుండగా ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధులు అటూ ఇటూ కూర్చున్నారు.

భారతీయ ప్రతినిధివర్గంలో శ్రీ శాస్త్రి మధ్య కూర్చోగా, కుడివైపు శ్రీ చవాన్, ఎడమవైపు శ్రీ స్వర్ణసింగ్ కూర్చున్నారు.

సరిహద్దులో పాక్ సేనల కాల్పులు

న్యూఢిల్లీ, జనవరి 5 — ఈ నెల ఒకటి, రెండు తేదీలలో పాకిస్తానీ సేనలు అమాన్, మమ్‌దోట్, ఫజిల్కా, బర్కీ ప్రాంతాలలోని మన గస్తీదళాలపై కాల్పులు సాగించాయి.

సియాల్‌కోట రంగంలో పాకిస్తానీ సేనలు జనవరి రెండవ తేదీన చలిందా ప్రాంతంలోని మన గస్తీ దళాలపై తేలిక మరతుపాకులతో కాల్పులు జరిపాయి.

తిత్వాల్, గలూతి రంగాలలో కూడా పాక్ సేనలు కాల్పులు సాగించినట్టు వార్తలు చేరాయి.

కర్గిల్, పూంచ్, హంగారే ప్రాంతాలలో జనవరి రెండవ తేదీన పాక్ సైనికులు బంకర్లను మరమత్తు చేయడం, కందకాలు త్రవ్వడం జరిగింది.

కచార్ జిల్లాలో కాల్పులు

షిల్లాంగ్, జనవరి 4— పాకిస్తానీ సైనికులు నాలుగవ రోజైన నిన్న కూడా అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో కచార్‌జిల్లాలోని నియామురా, సిద్ధికోన, మేషబారి, జాటు తదితరప్రాంతాలలో కాల్పులు సాగించినట్టు అధికార వర్గాలవారు తెలిపారు.

భారతీయ సరిహద్దు గస్తీసైనికులు ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపారని, మన వైపున ఎవరికీ నష్టం సంభవించలేదని ఈ వర్గాలవారన్నారు.

సామ్రాజ్యవాద, వలస విధానాల ప్రతిఘటన

ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించాలని
హవానా మహాసభలో విజ్ఞప్తి

హవానా, జనవరి 5—

అమెరికాను యుద్ధోన్మాద దేశంగా ఖండించాలని నిన్న ఇక్కడ జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మహాసభలో ఉత్తర వియత్నామ్ ప్రతినిధి విజ్ఞప్తి చేశారు

ఉత్తర వియత్నామ్ ప్రతినిధి టుయెన్ ట్రూన్‌డాన్ మాట్లాడుతూ వియత్నామ్‌లో అమెరికా నేరాలను ఖండిస్తూ ఈ మహాసభ తీర్మానించాలని, ఉత్తర వియత్నామ్‌పై అది విమాన దాడులను విరమించడంతోపాటు, దక్షిణ వియత్నామ్ నుంచి వెళ్ళిపోవాలని కూడా తీర్మానించవలసిందిగా కోరారు.

యాంకీ (అమెరికా) సామ్రాజ్యవాదం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాంతర ప్రధాన శత్రువని ఉత్తర వియత్నాం ప్రతినిధి దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధి గుయెన్‌వాన్ టియెన్ నిశితంగా ఖండించారు.

ఆసియా-ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని నూరు దేశాలకు చెందిన ప్రతినిధి వర్గాలు ఈ మహాసభలో పాల్గొన్నవి.

వియత్నామ్ ప్రజలపై అమెరికా దారుణ హింసాకాండ జరుపుతున్నదని, విషవాయువులను, ఫాస్ఫరస్ రాకెట్లను ప్రయోగిస్తున్నదని వియత్నామ్ ప్రతినిధులు తెలియజేశారు.

వియత్నామ్‌లో ఇంతవరకు 2,300 అమెరికన్ విమానాలను కాలికాల్చలను కూల్చివేసినట్టు లేదా ధ్వంసం చేసినట్టు ఆయన చెప్పారు.

జాన్సన్ ప్రభుత్వ విధానాలు అమెరికా ప్రజల భావాలకు అనుగుణంగా లేవని వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్యాన్ని అమెరికా ప్రజలు ఇష్టపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ పరస్పర విరుద్ధమైన విధానాలు అనుసరిస్తున్నారని, ఒక ప్రక్క శాంతి సంప్రతింపులను నిష్ఠమని ప్రకటిస్తూ, మరొకప్రక్క తమ సైనిక దళాలను పెద్ద సంఖ్యలో వియత్నామ్‌కు తరలిస్తున్నారని ఈ ప్రతినిధులు విమర్శించారు

అమెరికన్ సామ్రాజ్యవాదులదుష్టవర్గాలు లోపోస్, కంబోడియా, శాంటో డొమింగో, పనామా, కాంగో, తదితర దేశాలలో కొనసాగుతున్నవన్నారు.

యాంకీ సామ్రాజ్యవాదమే కాంగో మాజీ ప్రధాని పాట్రిస్ లుమంబా వధించబడడానికి కారణమని శ్రీ టుయన్ ట్రూన్‌డాన్ ఉద్ఘాటించారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీడీన్‌రస్క్ గత యేడాదిలో మాంటెవిడియో సందర్శించినప్పుడు ఒక ఉరుగ్వే విద్యార్థి ఆయనపై ఉమ్మివేసిన ఉదంతాన్ని గుయెన్‌వాన్ టియన్ వెల్లడించినప్పుడు సభికులు హర్షధ్వానాలు చేశారు.

మూడు ఖండాల సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మహాసభ మొన్నరాత్రి ఇక్కడ ప్రారంభమైంది.

మహాసభకు ప్రారంభోత్సవం చేసిన క్యూబా ప్రెసిడెంట్ అస్వాల్డో డోర్టికాస్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా సాయుధ పోరాటం జరగాలని చెప్పారు.

500 మంది ప్రతినిధులు, పరిశీలకులు, అతిథులు, 150 మంది పత్రికా విలేకరులతో సభా భవనం కిటకిటలాడింది. సభకు ప్రధాని ఫైదల్ కాస్ట్రో అధ్యక్షత వహించారు.

సామ్రాజ్యవాదం పైనా, వలస, నయా వలస విధానాలపై "అమరిణ సమరం" జరపాలని క్యూబా అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

దక్షిణ వియత్నామ్ జాతీయ విముక్తి సంఘటనకు పూర్తి సహకారం అందజేయవలసిందిగా బల్గేరియన్ రివల్లిస్ట్ ప్రతినిధి మహాసభకు విజ్ఞప్తి చేశారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధమకార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్, ప్రధాని అలెక్సి కోసిగిన్, తూర్పు జర్మనీ ప్రధాని వాల్టర్ ఉల్‌బ్రిట్, బల్గేరియన్ రివల్లిస్ట్ ప్రెసిడెంట్ నాసర్, చైనా ప్రధాని చౌఎన్-లై, ఉత్తర కొరియా ప్రధాని కిమ్ ఇల్ సుంగ్‌లు పంపిన సందేశాలను మహాసభలో చదివారు.

కింగ్ జార్జి ఆసుపత్రి హౌస్‌సర్జన్ల సమ్మె విరమణ

విశాఖపట్నం, జనవరి 5—గత రెండవ తేదీనుంచి సమ్మెచేస్తున్న స్థానిక కింగ్ జార్జి ఆసుపత్రిలోని హౌస్‌సర్జన్‌లు నిన్నరాత్రి తమ సమ్మెను విరమించారు.

"అయూబ్ ఖాన్ ప్రసంగం మొత్తంపై నిర్మాణాత్మకం"

శిఖరాగ్రసభ తొలి సమావేశం ముగిసిన తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి వ్యాఖ్య

చర్చలపట్ల పాక్ ప్రతినిధివర్గం సంతృప్తి

తాష్కెంట్, జనవరి 5—

ఇండో - పాకిస్తాన్ శిఖరాగ్రసభ ప్రారంభంలో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రసంగం మొత్తం మీద "నిర్మాణాత్మకం"గా వున్నదని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి ఎస్. ఝా నిన్న ఇక్కడ చెప్పారు.

తొలి చర్చలు తమకు సంతృప్తికరంగా వున్నవని పాకిస్తాన్ ప్రతినిధి నిన్న ఇక్కడ పత్రికల వారికి చెప్పారు

లోగడ తాను సమితి జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాన్ని అయూబ్ ప్రస్తావించడం కొన్ని మూలసమస్యలు పరిష్కారం కాకపోతే బలప్రయోగానికి స్వస్తిచెప్పాలన్న నానదనను తిరస్కరించడమే కాదా అని పత్రికా దేశాల విలేకరులు ప్రశ్నించగా ప్రెసిడెంట్ అయూబ్ఖాన్ వెలిబుచ్చిన అభిప్రాయాలు తమకు విస్మయంకలిగించలేదని, ఆయన ప్రసంగం మొత్తంమీద నిర్మాణాత్మకంగా వున్నదని శ్రీయూ సమాధానమిచ్చారు. ఇండియాకు అయూబ్ ప్రసంగం సంతృప్తికరంగానే వున్నదని ఆయన అన్నారు.

ఏవో విషయాలు తిరస్కరించ బడినన్న దృక్పథంతో తాము దాన్ని పరిశీలించడంలేదని శ్రీయూ చెప్పారు. సమస్యల పరిష్కారానికి బలప్రయోగానికి స్వస్తిచెప్పాలన్నదే తమ విధానమని ఆయన అన్నారు.

ఉభయపక్షాలు నిర్మాణాత్మకంగాను, జాగరూకతతోను వ్యవహరించవలసి వుందని ఆయన అన్నారు. ఇంకా చాలావిషయాలను చర్చించవలసి వున్నదని శ్రీ యూ చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ నాయకులమధ్య కొన్ని సమస్యలపై ఏకాభిప్రాయం కుదరగలదన్న విషయాన్ని తాము త్రోసిపుచ్చలేమని ఆయన అన్నారు. ఈ సమావేశంవల్ల కన్ని సత్ఫలితాలు చేకూరగలవని తాము భావిస్తున్నామని భారత ప్రతినిధి చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వివాదానికి కాశ్మీర్ ప్రధాన సమస్య అని పాకిస్తాన్ అభిప్రాయపడుతున్నదని శ్రీ యూ అన్నారు కాశ్మీర్ ప్రధాన సమస్యగా పాకిస్తాన్ పరిగణించడమే రెండుదేశాలమధ్య సంబంధాలు ఆటంకం కావడానికి కారణమని ఇండియా భావిస్తున్నదని శ్రీ యూ అన్నారు.

ఏ సమస్య పరిష్కారానికైనా బలప్రయోగం కూడదని ఇండియా భావిస్తున్నదని ఆయన అన్నారు. ఇలా చెప్పడంవల్ల తాము ఏవిధమైన సడ్డబాట్లను కోరడంలేదని ఆయన అన్నారు. అంతర్జాతీయ సంబంధాలకు, ఇండియా, పాకిస్తాన్‌లు సంతకాలు చేసిన సమితి ప్రణాళిక, బాడుంగ్ సిద్ధాంతాలకు అనుగుణంగానే తాము ఈ నూదన చేస్తున్నామని శ్రీ యూ అన్నారు.

ఒక్క సమావేశంలో అన్ని సమస్యలు పరిష్కారం కావాలనని ఆయన చెప్పారు.

ప్రపంచంలో ఎక్కడా అలాంటివి జరగలేదని ఆయన అన్నారు. చిక్కు సమస్యలు పరిష్కారం కావడానికి పెక్కు సమావేశాలు జరగవలసి వున్నదని శ్రీ యూ చెప్పారు.

శిఖరాగ్ర సభ తొలి సమావేశం జరిగిన తర్వాత అయూబ్, శాస్త్రి రహస్యంగా కలుసుకొని అజెండాపై పరస్పరం అభిప్రాయాలను తెలుసుకొన్నారని ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై ఇండియా సార్వభౌమాధికారం పరిశీలనీయం కాదన్నదే భారత ప్రభుత్వం అచ్చిత్తమైన అభిప్రాయమని శ్రీ యూ స్పష్టం చేశారు.

ఏ అంశాలపై పాకిస్తాన్‌తో ఇండియా సంప్రతింపులు జరుపుతుంది అని ప్రశ్నించగా బలప్రయోగానికి స్వస్తి చెప్పడానికి అంగీకరించిన పక్షంలో చర్చించ వలసిన వివాదాల జాబితా చాలా పెద్దదే వుంటుంది శ్రీ యూ అన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఆశాభావం

ఈ చర్చలు నిర్మాణాత్మక ధోరణిలో కొనసాగగలవని తాము భావిస్తున్నామని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి గౌహర్ చెప్పారు.

అన్ని సమస్యలకు మూలకారణమైన కాశ్మీర్‌పై వివాదం పరిష్కారం కనిపించే లోపలో ఇండో-పాకిస్తాన్ సంబంధాలు పూర్తిగా దెబ్బతినగలవని ఆయన అన్నారు.

తాష్కెంట్ సమావేశంవల్ల పాకిస్తాన్‌కు సంతృప్తికరమైన ఫలితాలు కలగని పక్షంలో ఇండో-పాకిస్తాన్ సంబంధాలు పూర్తిగా దెబ్బతినగలవని భావిస్తున్నారా అని పాశ్చాత్య దేశాల విలేకరి ఒకరు ప్రశ్నించగా గౌహర్ ఇలా సమాధానమిచ్చారు "నే నలా చెప్పజాలను. మా కృషిని మేము కొనసాగిస్తాము. రెండు దేశాల మధ్య సంబంధాలు "పూర్తిగా దెబ్బతినగలవని" నేను చెప్పడంలో భావం వివాదం (జమ్మూ, కాశ్మీర్) పరిష్కారం కానంత కాలం రెండు దేశాలమధ్య నిర్మాణాత్మకమైన సత్సంబంధాలు నెలకొనడానికి అవకాశాలు తక్కువ అని మాత్రమే".

తాష్కెంట్ సమావేశంలో పురోగతి కానవస్తున్నదని ఆయన అన్నారు. తాష్కెంట్ సమావేశం పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఆశాజనకంగా వున్నదని ఒక పాశ్చాత్య విలేకరి ప్రశ్నకు గౌహర్ బదులు చెప్పారు.

తాష్కెంట్ సమావేశం ఫలప్రదం కాగలదని పాకిస్తాన్ భావిస్తున్నదని ఆయన అన్నారు.

సోవియెట్ విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటన

సోవియెట్ విదేశాంగ శాఖ వ్యవహార విభాగం అధికార పత్రికలవారితో విడిగా మాట్లాడుతూ ప్రధాని శాస్త్రి, అయూబ్ ఖాన్‌లు చేసిన ప్రసంగాలు తాము పరస్పరం అవగాహన చేసుకొనడానికి సిద్ధంగా వున్నట్టు స్పష్టం చేస్తున్నవని అన్నారు.

ఇండో-పాకిస్తాన్ నాయకులతో కోసిగిన్ విడి విడిగా చర్చలు జరిపారని, ఆయన చర్చలలో పాల్గొనడం నిర్మాణాత్మకంగా వున్నదని ఆయన తెలియజేశారు.

తాష్కెంట్ చర్చలు

ఫలించగలవని పోప్‌పాల్ ఆశాభావం

వాటికన్‌సిటీ, జనవరి 5 —తాష్కెంట్ చర్చలలో ఇండియా, పాకిస్తాన్‌లు తమ విభేదాలను పరిష్కరించుకొనగలవన్న ఆశాభావాన్ని పోప్‌పాల్ నిన్న వెలిబుచ్చారు.

బొంబాయి, కరాచీ ఆర్చి బిషప్‌లకు పంపిన సందేశాలలో పోప్ పాల్ ఈ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సమితి ప్రణాళిక, బాడుంగ్ సిద్ధాంతాలకు అనుగుణంగానే తాము ఈ నూదన చేస్తున్నామని శ్రీ యూ అన్నారు.

చెస్టర్‌బౌల్జ్ ఆశాభావం

త్రివేంద్రం, జనవరి 5— ఇండో-పాకిస్తాన్ వివాదానికి రష్యన్‌లు పరిష్కార మార్గాన్ని కనుగొనగలరని తాను ఆశిస్తున్నానని, కనుగొనాలని ఆకాంక్షిస్తున్నానని ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్జ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ పనిని రష్యన్‌లు చేయగలిగితే వారు శాంతికి చాలా దోహదం చేసినట్టు కాగలదని పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు.

కాశ్మీర్‌లో చైనా, వియత్నాంలో చైనా యుద్ధం చాలా వ్యయప్రయాసలతో కూడినదని ఆయన చెబుతూ వారిద్రనిర్మూలన ఇండియాను ఎదుర్కొంటున్న పెద్ద సమస్య అని పాకిస్తాన్, చైనా, ఉత్తర వియత్నాం పరిస్థితి కూడా ఇంతేనని ఆయన అన్నారు

అందువల్ల తాష్కెంట్ సమావేశం ఫలప్రదం కావాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

సింహళం ఆశాభావం

కొలంబో జనవరి 5— తాష్కెంట్‌లో ప్రధాని శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ల సమావేశంవల్ల ఇండియా,పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మెరుగు పడగలవన్న ఆశాభావాన్ని సింహళం వ్యక్తం చేసింది.

సింహళ విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న మట్లాడుతూ శాస్త్రి, అయూబ్‌ల సమావేశం జరుగుతున్నందుకు సింహళ ప్రధాని చాలా సంతోషిస్తున్నారని. ఈ చర్చవల్ల నిర్విఘ్నమైన ఫలితాలు కనిపించగలవని ఆశిస్తున్నామన్నారు

తాష్కెంట్ చర్చలు ఫలించగలవన్న ఆశాభావాన్ని సింహళంలోని పత్రికలు కూడ తెలియచేస్తున్నాయి.

"ప్రావ్దా" వ్యాఖ్య

భారత, పాకిస్తాన్ ప్రజలకు శత్రువులయినవారు కృతకంగా కల్పించిన చిక్కుల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాష్కెంట్ చర్చలు ప్రారంభ మవుతున్నాయని ప్రావ్దా పత్రిక పేర్కొన్నది.

ఈ చర్చలవల్ల నిర్దిష్టమైన ఫలితాలు సమకూరగలవని ఇండియా, పాకిస్తాన్‌ల నాయకులు ఉభయదేశాల రాజధానులనుంచి ఇటీవల చేసిన ప్రకటనలు స్పష్టపరచాయి.

అయితే కిన్నవైఖరులు గలవన్న విషయాన్ని ఉభయులు మర్చిపెట్టలేదు. ఏదీ ఏమైనా తాష్కెంట్ సమావేశం నుంచి సత్ఫలితాలు లభించగలవన్న విషయాన్ని ప్రావ్దా పేర్కొన్నది.

ప్రధాని శాస్త్రికి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు రష్యా ప్రధాని కోసిగిన్ స్వాగతం చెప్పినప్పటి ఫొటోలను అన్ని సోవియెట్ పత్రికలు నేడు ప్రచురించాయి.

విజ్ఞతతో కూడిన రాజనీతివల్ల ఉభయ దేశాల నాయకులు తాష్కెంట్‌కు చేరుకున్నారని సోవియెట్ అధికార వార్తాసంస్థ టాస్ పేర్కొన్నది.

18 సంవత్సరాలుగా ఉభయదేశాలను వేధిస్తున్న వివాదాస్పదమైన అంశాలను పరిష్కరించడం అంత సుగమంకాదని పేర్కొన్నది.

భారత, పాకిస్తాన్ ప్రజలుశాంతియుతంగా నివసించకుండా వలస వాదులు వారి ఉభయుల మధ్య కొన్ని వివాదాలను నాటారని అంధువల్ల అవి వారిమధ్య కొన్నిదుష్ఫలితాలకు దారితీశాయని టాస్ పేర్కొన్నది. వలసవాదుల దుష్టంత్రాలు ఎట్టి పరిణామాలకు దారితీశాయో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనన్నాడు.

హైదరాబాద్‌లో మొన్న ఒకటవ తేదీన 26వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి

అన్ని ఋతువులకు అనువుగా బందరు రేవు అభివృద్ధి

హైదరాబాద్‌లో మంత్రి రాఘవులు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 5—

ప్రస్తుతం సముద్రపు అలల ఆటుపోట్లపై ఆధారపడివున్న బందరు ఓడరేవు అన్ని ఋతువులకు అనుకూలంగా పుండేవిధంగా అభివృద్ధి చేయబడుతుందని రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ టి.వి. రాఘవులు నిన్న సాయంత్రం ఇక్కడ వెల్లడించారు.

మంత్రి శ్రీ రాఘవులు నిన్న పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, బందరు రేవులో ఇసుక కట్టను ఏర్పరచే నిమిత్తం సముద్రం లోతు వరకు త్రవ్వకాలను 1966-67 సంవత్సరంలో ప్రభుత్వం చేపడుతుందని తెలియజేశారు.

జాతీయ హార్బర్ బోర్డు గత వారంలో కలకత్తాలో సమావేశమై, రేవు త్రవ్వకం పనులకు సంబంధించి బందరు ఓడరేవుకు మొదటి ప్రాధాన్యత నివ్వడానికి అంగీకరించినదని, త్రవ్వకం పనులలోనం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన డ్రెడ్జర్లు రాగానే బందరు రేవు త్రవ్వకం పనిని ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

బందరు ఓడరేవు ముఖ ప్రదేశాన్ని స్థిరీకరించడానికి, రేవులోకి ఇసుకచేరి మీటలు వేయకుండా చేసేటందుకు సముద్రంలో గోడను కట్టేనిమిత్తమై పరిశీలించడానికి కేంద్రప్రభుత్వం నియమించిన సాంకేతిక నిపుణుల సంఘం తన నివేదికను కొద్దినెలల కాలంలోనే సమర్పించగలదని శ్రీ టి. వి రాఘవులు పేర్కొన్నారు. ఈ విషయమై పూనాలో వున్న పరిశోధనా కేంద్రంలో ప్రయోగాలను నిర్వహించడం జరిగిందని ఆయన చెప్పారు.

బందరు ఓడరేవు ముఖప్రదేశం ప్రతి సంవత్సరం కొద్దిగా మార్పు చెందుతున్నదని, ఇసుకకట్ట కూడా ఓడరేవు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం బందరు ఓడరేవు నుంచి ఎగుమతి, దిగుమతులు జరగడం అనేది సముద్రపు అలల ఆటుపోట్లపై ఆధారపడి వున్నదని, త్వరలోనే అన్ని వాతావరణాలకు అనుకూలంగా బందరు ఓడరేవును అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి శ్రీ రాఘవులు అన్నారు.

బందరు ఓడరేవు నుంచి నౌకలు బయలు దేరడానికి ఎక్కువగా సముద్ర అలల ఆటుపోట్లపై ఆధారపడి వున్నందున ఒక్కొక్క సమయంలో బందరు ఓడరేవులో నౌకలు కొన్ని రోజులపాటు నిలిచిపోవలసి వస్తుందని, ఈ విధంగా కంపెనీకి నష్టం వాటిల్లుతున్నందున బందరు రేవులో దిగుమతి, ఎగుమతులను నిలిపివేస్తామని నేషనల్ మినరల్ డ్రేడింగ్ కార్పొరేషన్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని బెదరించిందని ఆయన చెప్పారు. నేషనల్ మినరల్ డ్రేడింగ్ కార్పొరేషన్ ఒక్కటే బందరు రేవునుంచి ఎగుమతి, దిగుమతుల వ్యాపారాన్ని నడుపుతున్నది.

బందరు రేవులో ఎగుమతి, దిగుమతులను కొనసాగించడానికి ఆ సంస్థ కొన్ని సౌకర్యాలను కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది. లేనిపక్షంలో నిలివేస్తానని ప్రభుత్వానికి తెలియజేసింది. స్వభావసిద్ధంగా ఏర్పడిన కాల్వకు అడుమైళ్ళ పొడవుగల రోడ్డును నిర్మించాలని, రేవులోనికి ఇసుక రాకుండా రేవు ముఖప్రదేశాన్ని స్థిరీకరించాలని ఈ సంస్థ ప్రభుత్వాన్ని కోరింది. ఆ రోడ్డు నిర్మాణం ప్రస్తుతం పూర్తి కావచ్చింది. ఓడలోని సరుకులు రేవులోనికి దించడానికివీలుగా జెట్టీలను కూడా నిర్మిస్తున్నారని మంత్రి శ్రీ రాఘవులు వెల్లడించారు.

బందరు ఓడరేవులో నౌకలకు పనిని కల్పించే నిమిత్తం, ఖమ్మంజిల్లా బయ్యారం నుంచి రెండువేల టన్నుల ఇనుపరాయిని, బందరు రేవునుంచి జపానుకు ఎగుమతి చేయడానికి నేషనల్ మినరల్ డ్రేడింగ్ కార్పొరేషన్ అంగీకరించింది.

బందరు, కాకినాడ ఓడరేవులకు ఇనుపరాయిని శీఘ్రంగా చేరవేయడానికి బయ్యారం నుంచి గుంటూరుమీదుగు రైల్వేస్టేషన్‌వరకు అడుమైళ్ళ పొడవుగల రోడ్డును నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన తెలియజేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి అయ్యే ఏడులక్షల ఖర్చులో అయిదులక్షల రూపాయలను ఇవ్వడానికి నేషనల్ మినరల్ డ్రేడింగ్ కార్పొరేషన్ అంగీకరించింది. మిగతా రెండులక్షల రూపాయల ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది.

ఇంతవరకు బందరు ఓడరేవునుంచి సాలీనా మూడు లక్షల టన్నుల బరువు మాత్రమే నౌకలలోనికి ఎగుమతిచేయడం జరిగిందని, ఇది చాల విచారకరమయిన విషయమని మంత్రి శ్రీ టి. వి. రాఘవులు పేర్కొన్నారు.

మైసూరు ప్రభుత్వం బెంగుళూరు, మైసూరు, గుల్బర్గా డివిజన్‌ల పరిధులను మార్చుతూ ఉత్తరువులను జారీ చేసింది.

ఆలోచనా విధానంలో నూతన దృక్పథం

ప్రగతికి మూలమని ఖమ్మంలో శ్రీ చెన్నారెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, జనవరి 5—"ఈనాడు మన ఆలోచనలలోనే ఒక మహా విప్లవం రావాలి నూతన దృక్పథం అలవర్చుకోవాలి. ప్రతి ఒక్కరం సమాజం ఆర్థిక స్తోమతు పెంచే కార్యక్రమంలో భాగస్వాములం కావాలి" అని మొన్న ఇక్కడజరిగిన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హితవు పలికారు.

ప్రారంభంలో జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ లక్కినేని నర్సయ్య మంత్రికి స్వాగతం చెప్పి, సభకు అధ్యక్షతవహిస్తూ జిల్లాలోని కరువు పరిస్థితులు వివరించారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, అధికోత్పత్తి చేయడం, దేశ సంపదను పెంచడం,ఒక్కటిగా మెలగడం, బంగారం దాచ్చుకొనడం, కొనసిపెంచడం వంటి దేశహిత కార్యాలను నిర్వహించడం ద్వారా మనం సవాల్‌ను ఎదుర్కొన వలసి వున్నారు.

స్థాపించిన పరిశ్రమలవల్ల సత్ఫలితాలు పొందవలెనంటే స్థానిక నాయకత్వం, ప్రజలు చైతన్యవంతంగా వ్యవహరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కె. అనంతరెడ్డి వందన సమర్పణ కావించారు.

మంత్రి వెంట ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శేరి సిద్ధారెడ్డి కూడా పర్యటనకు వచ్చారు.

మద్రాసు టెక్నాలజీ సంస్థకు మరి అయిదు లేబరేటరీలు

న్యూఢిల్లీ, జనవరి 5— మద్రాసులోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో పశ్చిమ జర్మనీ సహాయంతో అయిదు కొత్త ప్రత్యేక పరిశోధనాలయాలు సంస్థాపితమౌవాయని తెలుస్తున్నది.

అవి ఫిజిక్సు, కేమిస్ట్రీ, స్ట్రక్చర్స్ మెటీరియల్ హాండ్లింగ్, హైడ్రావిక్స్ శాస్త్రీయ విభాగాలను సంబంధించినవి కాగలవు.

మద్రాసు సంస్థకో ఇప్పటికే ఇరవై లేబరేటరీలు ఏర్పాటైనాయి.

అలిండియా రేడియో రాంచి కేంద్రంలో ఇప్పటి అయిదు కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ స్థానే శక్తి వంతమైన సాధనాన్ని త్వరలోనే స్థాపించనున్నట్టు తెలుస్తున్నది.

32 కోట్ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి పథకాలు

1966 లో అమలు జరుపనున్నట్టు రావిపాడు సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నర్సరావుపేట, జనవరి 5—

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పథకాలకు ఈ సంవత్సరం 32 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడకు రెండు మైళ్ళ దూరంలో కల రావిపాడులో వెల్లడించారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంచెలవారీగా విద్యుచ్ఛక్తి సరఫరాజరుగుతుందని. ఇప్పటికి అ[illegible] గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాయేయడం జరిగినదని బహిరంగ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

సభకు గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సర్పంచ్ శ్రీ నూతలపాటి వెంకట రత్నం రక్షణనిధికిగాను ముఖ్యమంత్రికి రు 116 లు సమర్పించారు.

పాలపాడు

నర్సరావుపేట, జనవరి 5— పంచాయతీ రాజ్యం అమలుద్వారా గ్రామీణ ప్రజలు తమ ప్రాంతాలను అభివృద్ధిపరచుకునే అవకాశం ఏర్పడినదని, ప్రజల సహకారంతో గ్రామాలను తీర్చిదిద్దవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న పాలపాడులో అభిప్రాయపడ్డారు.

సభకు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ రాంబా నారపరెడ్డి అధ్యక్షత వహించారు.

సర్పంచ్ శ్రీ దొంతేటి కృష్ణారెడ్డి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ కృష్ణారెడ్డి గ్రామాభివృద్ధికి చేస్తున్న సేవను ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ ప్రతిగ్రామానికి నిస్వార్థత, సేవాదీక్షత కలిగిన యువకులు ఏ గ్రామాలు నిర్మాణమే అభివృద్ధి చెందుతాయన్నారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రాథమికోపాధ్యాయుడు శ్రీ దశరథ రామిరెడ్డి తమ చేతి బంగారు పుంగరాన్ని రక్షణ నిధికి సమర్పించారు. సర్పంచ్ శ్రీ కృష్ణారెడ్డి రు. 2 6 లు సమర్పించారు.

మంత్రుల పర్యటన

శ్రీ నూరల రామచంద్రారెడ్డి

సికింద్రాబాద్, జనవరి 5— ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నూరల రామచంద్రారెడ్డి సికింద్రాబాద్‌లో జనవరి ఏడవ తేదీన రాత్రి 8-50 లకుపూర్ ప్యాసింజర్‌లో బయలుదేరి ఎనిమిదవ తేదీ ఉదయం 7-30 లకు విజయవాడ చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు ఆధ్యాత్మిక సంఘ మహాసభను ప్రారంభోత్సవం చేస్తారు. ఆరోజు రాత్రి ప్రభుత్వ అతిథి గృహంలో బసచేస్తారు.

తొమ్మిదవ తేదీ ఉదయం 7-30 గంటలకు విజయవాడ నుంచి కారులో బయలుదేరి 9-30 గంటలకు రేపల్లె చేరుకుంటారు. అక్కడ స్థానిక ప్రజలు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు రేపల్లె నుంచి బయలుదేరి 10 గంటలకు విజయవాడ వచ్చి అక్కడ అర్ధరాత్రి బసచేస్తారు. పదవతేదీన విజయవాడలోనే గడుపుతారు. అర్ధరాత్రి 8-55 కి విజయవాడ నుంచి జి. టి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 11వతేదీ ఉదయం 5-40కి సికింద్రాబాద్ చేరుకుంటారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ఈనెల 6-11 తేదీలమధ్య నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో పర్యటన చేస్తారు.

"స్వరాజ్య"పత్రికలోని వ్యాసాలు

మద్రాసు ముఖ్యమంత్రికి రాజాజీ లేఖ

మద్రాసు, జనవరి 5— తాను వ్రాసిన కొన్ని వ్యాసాలను, వాటి అనువాదాలను స్వరాజ్య, కల్కి వారపత్రికల సంపాదకులు శ్రీ పోతన్ జోసెఫ్, శ్రీ టి. సదానందులు ప్రచురించడం రక్షణ నిబంధనలకు విరుద్ధమని ఆరోపించడం "పూర్తిగాఅసమంజసం" మని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి పేర్కొన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంపేర వ్రాసిన ఒక లేఖలో రాజాజీ ఇలా అన్నారు:

"ప్రభుత్వపు ప్రస్తుత విధానాలలో చాలవాటిని నేను ఒప్పుకోను. అయితే ఇండియా రక్షణ కృషికి భంగం కలిగించడంకాక ప్రభుత్వానికి తోడ్పడడమే నావిమర్శల, సలహాల లక్ష్యం. అవి ఏ విధంగానైనా భారత రక్షణకు భంగకరమైనవనడం హాస్యాస్పదం."

రాజాజీ లేఖ అందినవెంటనే ఆ వారపత్రికలపై కేసులను ఉపసంహరించుకున్నట్టు ఒక పత్రికా గోష్ఠిలో శ్రీ భక్తవత్సలం ప్రకటించిన దృష్ట్యా తాను లేఖను ప్రచురణార్థం విడుదల చేసినట్టు స్వతంత్ర పార్టీ నాయకుడు తెలియజేశారు.

ప్రజల మనస్సులలో అపోహలు కలగకుండా చూడవలసిన ఉద్దేశమని అదిమన పేర్కొన్నారు.

శ్రీ పోతన్‌జోసెఫ్, శ్రీ టి సదానందులు రాజాజీ వ్రాసిన కొన్ని వ్యాసాలను తమ వారపత్రికలలో ప్రచురించినందుకు ప్రాసిక్యూషన్ చర్యలకు పాత్రులైనారు. కాగా కిందటి డిసెంబర్ 30 వ తేదీన కేసులు ఉపసంహృతమైనాయి.

శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ అస్తమయం

న్యూఢిల్లీ, జనవరి 5—కేంద్ర ప్రభుత్వం రవాణా శాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ నేటి ఉదయం ఇక్కడ విలింగ్డన్ నర్సింగ్‌హోంలో మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

శ్రీ మొహియుద్దీన్ పర్యటనానంతరం ఆదివారంనాడు ఢిల్లీ తిరిగి వచ్చారు. ఆయన గుండెపోటుగా సోమవారంనాడు నర్సింగ్‌హోంలో చేరాడు. ఆయన హృద్రోగంవల్ల నేటి ఉదయం 10-30 గంటలకు మరణించారు.

శ్రీ మొహియుద్దీన్ భౌతికదేహాన్ని హైదరాబాద్ తీసికొని పెడుతున్నారు. అక్కడ ఆయన మృతదేహానికి అంత్యక్రియలు జరుగుతాయి.

శ్రీ మొహియుద్దీన్ స్మృతిపట్ల గౌరవ సూచకంగా రవాణా, పౌరవిమానమంత్రిత్వ శాఖల కార్యాలయాలను నేడు మూసివేశారు.

రవాణా మంత్రిత్వశాఖాధికారులు, సిబ్బంది సమావేశమై శ్రీ మొహియుద్దీన్ పట్ల తమ సంతాపాన్ని వ్యక్తిపరుస్తూ తీర్మానించారు.

రాజధానిలోని కేంద్ర ప్రభుత్వ భవనాలపై జెండాలను అవనతం చేశారు.

శ్రీ మొహియుద్దీన్ 1898 అక్టోబర్ 10వ తేదీన హైదరాబాద్‌లో జన్మించారు. అలీగఢ్, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాలలో చదివారు.

ఆయన 1952-57 మధ్య లోకసభ సభ్యులుగా వున్నారు. రెండవసారికూడా లోకసభకు ఎన్నికైనారు.

శ్రీ మొహియుద్దీన్ 1958-62 మధ్య పౌరవిమానశాఖ ఉపమంత్రిగా వున్నారు 1962 లో ఆయన రవాణా, వార్తాసౌకర్యాల శాఖ ఉపమంత్రి అయ్యారు.

డాక్టర్ గోపీచంద్ భార్గవారు భార్యా వియోగం

చండీఘర్, జనవరి 5—పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవ సతీమణి శ్రీమతి దిల్బాగ్‌దేవి భార్గవ నేటి ఉదయం ఇక్కడ హృద్రోగం వల్ల మరణించారు. ఆమె వయస్సు 72 సంవత్సరాలు.

మద్యనిషేధ శాఖ పోలీసు బృందం జనవరి నాల్గవ తేదీన బొంబాయి శివారైన దాందా కోస్తా ప్రాంతం వెంబడి గట్టి తనిఖీ చర్యలు జరిపి, కొన్ని ఇతర రూపాయల విలువగల వస్తువులను స్వాధీనం చేసికొన్నది



లండన్ నుంచి ఢిల్లీ తీసుకురాబడిన గురుగోవిందసింగ్ ఆయుధాలను విమానాశ్రయంలో ప్రధాని శాస్త్రి స్వీకరించి, పంజాబ్ గవర్నర్ సర్దార్ ఉజ్జ్వలసింగ్‌కు అందజేస్తున్న దృశ్యం

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

తెనాలి నర్సింగ్‌హోమ్‌లో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 5— తెనాలి తాలూకా అద్దేపల్లి గ్రామానికి చెందిన శ్రీ బట్టా సాంబశివ్ భార్య శ్రీమతి సామ్రాజ్యమ్మకు మూడవ తేదీ రాత్రి ఇక్కడ డాక్టర్ పి. రాజ్యలక్ష్మి నర్సింగ్ హోమ్‌లో ముగ్గురు మగశిశువులు జన్మించారు.

శ్రీమతి సామ్రాజ్యమ్మ వయసు ప్రస్తుతం 20 సంవత్సరాలు. ఆమెకు ఇది మూడవ కాన్పు.

మధ్యనాటి సాయంత్రం నాలుగు గంటలకు ఒక పిల్లవాడు మూడు పౌనుల అయిదు ఔన్సులు, మిగతా ఇద్దరు ఒక్కొక్కడు మూడు పౌనుల బరువు వున్నారు.

తల్లి, పిల్లలు ఆరోగ్యంగానే వున్నారు.

పేరు మోసిన మ్యూనిస్టు మంత్రివర్గంలో విద్యామంత్రిగా పని చేసిన సీనియర్ నాయకురాలైన శ్రీమతి ఆర్. గౌరి కామన్ మరోసారి తల్లికి సుస్తీగావున్న కారణంగా మరి మూడు మాసాలవరకు పోటీనించినట్టు అచ్చిన్నవార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ పర్యవేక్షణాధికారి

టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన పనికి సీలు చేసిన టెండర్లు K2 కంట్రాక్టు పారములో ఏ క్లాసుకంట్రాక్టర్లచేతనుండి శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగారిచే వారి ఆఫీసులో ది. 2-2-66 తేదీ సాయంత్రము గం. 4-00 వరకు తీసుకొనబడును.

పని పేరు :— గుంటూరు జిల్లాలో తాడికొండ గ్రామంలో

"మొత్తం మానవాళి దృష్టి మీమీదనే వున్నది"

తాష్కెంట్ శిఖరాగ్ర సభకు అధ్యక్షతవహిస్తూ కోసిగిన్ అభిభాషణ

తాష్కెంట్, జనవరి 5—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సమస్యల పరిష్కారానికి ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు తమలోతాము మార్గాలు అన్వేషించుకొనాలని సోవియెట్ ప్రధాని కోసిగిన్ నిన్న శిఖరాగ్రసభ ప్రారంభంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

పాక్ అధ్యక్షుడు అయూబ్ ప్రసంగిస్తూ తమను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇదివరకే ఉభయ దేశాలు అంగీకరించిన సూత్రాలపై పరిష్కారమైతే ఇండియాతో నిర్యుద్ధ సంధికి పాకిస్తాన్ సమ్మతించగలదని సమితి జనరల్ అసెంబ్లీలో లోగడ తాను చెప్పిన విషయాన్ని తిరిగి ప్రస్తావించారు.

ఉజ్బెక్ రిపబ్లిక్ రాజధాని నగరంలో ప్రధాని శాస్త్రికి, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌లకు స్వాగతం చెప్పడం తమకు హర్షదాయకమని ప్రధాని కోసిగిన్ నేడు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్ నాయకుల నుద్దేశించి కోసిగిన్ నేడు ప్రసంగించారు. ఉభయ దేశాల ప్రజలకు రష్యా స్నేహసద్భావాలు కలవన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్యగల విభేదాలను తొలగించుకుని తమ సంబంధాలను పెంపొందించుకునే దృష్ట్యా ముఖాముఖి చర్చలు జరపడానికి తాష్కెంట్‌లో సమావేశం కావడానికి భారత ప్రధాని, పాక్ అధ్యక్షుడు అంగీకరించడం రష్యా ప్రభుత్వానికి సంతృప్తికరమైన విషయంగా ఆయన పేర్కొన్నారు.

"ఢిల్లీ, కరాచీల మధ్య శాంతి సాధనే మా లక్ష్యం"

ఇండియా, పాకిస్తాన్ ప్రజలపట్లగల స్నేహవాత్సల్యంతోనే రష్యా ప్రభుత్వం ఈ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. యుద్ధాన్ని నివారించి శాంతి మార్గాన్నివారు అన్వేషించడంలో సహకరించాలన్నదే తమ వాంఛగా ఆయన పేర్కొన్నారు.

గత యుద్ధాలలో అనేక చిక్కులను ఎదుర్కొన్న రష్యా శాంతికి అత్యంత విలువనిస్తుందని ఆయన చెప్పారు.

"ఇండియా, పాకిస్తాన్‌లు మాకు దక్షిణంగా ఉన్నదేశాలు, ఇండియా పాకిస్తాన్‌లతో రష్యా స్నేహ సంబంధాలు కొనసాగించాలనే కాదు, ఆ రెండు దేశాల మధ్య కూడా స్నేహ సంబంధాలు శాంతి నెలకొనాలని మేము చెపుతూ వచ్చాము.

"విదేశీయుల అధికారాన్ని రూపుమాపడానికి కొనసాగించిన చరిత్రాత్మకమైన పోరాటంలో ఇండియా, పాకిస్తాన్‌లు కలసి మెలసి పనిచేశాయి. తమ సంయుక్త కృషిఫలితంగా బలసత్త్వ వాదులనుంచి విజయం సాధించారు. నేడు కూడా గతంలోవలెనే పాకిస్తాన్, ఇండియాల శత్రువులే వారి ఉభయులమధ్య సంఘర్షణలో ఆసక్తి చూపుతున్నారు.

"ఇండియా, పాకిస్తాన్ ప్రజలను సన్నిహితం చేస్తున్నది గతంలోవంటిదిమాత్రమే కాదు.

"తమజాతి శ్రేయస్సుకు,అభివృద్ధికి పురోగతికి ఉభయదేశాలు తమ బృహత్తర ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

"ఈ ప్రయత్నాలను మేము అవగాహన చేసికొంటాము. పాకిస్తాన్, ఇండియాలు స్నేహసంపదతో మెలగుతున్న దేశాలుగా చూడాలని మేముకాంక్షిస్తున్నాము. తమ మధ్యగల సమస్యలన్నింటిని శాంతియుతంగా విజయవంతంగా పరిష్కరించుకుని అభివృద్ధి పథంలో జాతి శ్రేయస్సుకు పాటుపడేవిధంగా ఆ రెండు దేశాలు ఉండాలని మేము వాంఛిస్తున్నాము.

"భారత పాకిస్తాన్ ప్రజలకు అనేక అవకాశాలు ఉన్నాయి. నిర్మాణాత్మక శక్తిసామర్థ్యాలు, సహజసంపదల అభివృద్ధి ఈరెండు దేశాలు తాము ఆర్థికంగా త్వరితంగా పురోగమించడానికి దోహదకారిగా ఉన్నాయి.

కోసిగిన్ హర్షం

"యుద్ధవిరమణకు పాకిస్తాన్, ఇండియా ప్రభుత్వాలు అంగీకరించినందుకు రష్యా ప్రభుత్వం, ప్రజలు హర్షాన్ని వెలిబుచ్చారు. శాంతియుతంగాను, స్నేహపూరితంగాను వ్యవహరించాలన్న వాంఛను వ్యక్తం చేస్తూ ఇండియా పాకిస్తాన్ నాయకులుచేసిన ప్రకటనలకు అన్ని దేశాలలోని అభివృద్ధి కాముకులయిన ప్రజలుహర్షించారు.

"ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల సంబంధాలలో తాష్కెంట్ సమావేశం ఒకప్రముఖ ఘట్టంగా మేము భావిస్తున్నాం.

"ఈ ధ్యేయసాధనకు కృషిచేసే దృష్ట్యా ఉభయ నాయకులు ఇక్కడకు చేరారని మేము విశ్వసిస్తున్నాం.

"ఒక సమావేశంలో అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనడం సహజంగా సాధ్యం కాకపోవచ్చు. సమస్యా పరిష్కారాలకు మార్గాలను గుర్తించడం ముఖ్యమైన అంశం, తమ సంబంధాలను చక్కబరచుకోవడానికి అవరోధాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించడం అవసరం.

"ఇది ముఖ్యమైన చర్య.ఈచర్యను తీసుకొనడానికి ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అందరి సుహృద్భావంతో కృషి చేయగలరని మేము ఆశిస్తున్నాం.

"తమతమ పరస్పర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటూ వివాదగ్రస్తమైన విషయాలను నిర్మాణాత్మకమైన దృక్పథంలో ప్రభుత్వాలు పరిశీలించేటప్పుడు వివాదాలను తొలగించడమేకాకుండా వాటి మూలస్థానాలనుకూడాసాధ్యమైనంతవరకు తొలగిస్తాయి. ఉభయ దేశాలలోని ప్రజాభిప్రాయం పత్రికలు శాంతియుత ప్రతిపాదనల ద్వారా ఇందులో సహకరించగలవని మేము విశ్వసిస్తున్నాము.

"ఇండో-పాకిస్తాన్ భవిష్యత్ సంబంధాలు ఇండియా పాకిస్తాన్‌లకు సంబంధించినవి. సత్సంబంధాల సాధనకు, సదవగాహనకు, అవి సంసిద్ధంగా వున్నాయి.

"ఈ ఉన్నత సంబంధాలను రష్యా ప్రభుత్వం అన్నివిధాల తనకు సంబంధించినంతవరకు మెరుగు పరుస్తుంది. ఈ సమావేశంజయప్రదంకావడానికి మేము చేయగలిగినదంతచేయడానికి సంసిద్ధంగా వున్నాము.

"సోవియెట్ ప్రజలలో ఘన విజయాన్ని సాధించిన ఉజ్బెకిస్తాన్ భూభాగంపై ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ప్రధానిశాస్త్రి చర్చలు జరుపుతారు. మధ్య ఆసియాలోని రిపబ్లిక్‌లకు పాకిస్తాన్, ఇండియా ప్రజలతో చాలకాలంగా వాణిజ్య,సాంస్కృతిక సంబంధాలు వున్నాయి.

"జరగబోయే చర్చలవల్ల ఉభయ దేశాల మధ్యగల సంబంధాలు మామూలు పరిస్థితికి రాగలవని, ఇండియా పాకిస్తాన్‌లతో రష్యా స్నేహసంబంధాలు పెంపొందగలవని ఎవరైనాభావించవచ్చు. తమప్రజల ప్రయోజనం దృష్ట్యా ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సహకారం మరింత పెంపొందవచ్చు.

తాష్కెంట్ సభపట్ల శాంతి కాముకుల ఆసక్తి

"పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, భారత ప్రధాని శాస్త్రుల మధ్య జరుగుతున్న ఈసమావేశం పట్ల శాంతి కాముకులంతా అత్యంత సక్తిని ప్రదర్శిస్తున్నారు.

"వీరిరాజనీతిపట్ల వారికి విశ్వాసం వుంది, తాష్కెంట్ సమావేశం ఫలప్రదం కావాలని వారు అభిలషిస్తున్నారు. పాకిస్తాన్, ఇండియాలకు శాంతి, క్షేమం సమకూరాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

"తాష్కెంట్ సమావేశం నుంచి శుభవార్త కోసం వారు ఎదురుచూస్తున్నారు, ఈ సమావేశం ఫలప్రదం కాగలదని తాము ఆశిస్తున్నారు. దేశాల మధ్య శాంతిసాధన సాధ్యం కాగలదన్న అభివృద్ధికాముకుల అభిప్రాయం స్థిరంకాగలదు. క్లిష్టపరిస్థితులలో కూడా వివాదాల పరిష్కారానికి మార్గం గోచరించగలదని వారు భావిస్తున్నారు." అని కోసిగిన్ తన ప్రసంగంలో వివరించారు.

మన దేశప్రజల ప్రయోజనాల దృష్ట్యా, విశ్వశాంతి ప్రయోజనాల దృష్ట్యా తమ కృషి ఫలప్రదం కావాలి అని శ్రీ కోసిగిన్ అన్నారు.

1966 కొత్త సంవత్సరం ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సత్సంబంధాలు నెలకొల్పగలదన్న విశ్వాసాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగం

(నిన్నటి సమావేశంలో ప్రధాని శాస్త్రి ప్రసంగం ముఖ్య భాగాన్ని నిన్ననే ప్రచురించాము. మిగతా వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము.)

"ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడితే మా ఉపఖండం మరింత త్వరలో సౌభాగ్యవంతం కాగలదని మేము నమ్ముతున్నాము.

"ఈ స్నేహ సంబంధాలకు యింతకు ముందే నేనుచెప్పినట్లు శాంతియుత సహజీవన విధానాన్ని ఆమోదించడమే పునాది కావలి. ఇందుకు పెక్కురంగాలలో చర్చలు గైకొనవలసివుంది. ఉదాహరణచెప్పాలంటే ప్రవర్తున్న యుద్ధవాతావరణం తొలగిపోవాలి.

"విద్వేష ప్రచారాన్ని నిలిపివేయాలి"

"పత్రికలలోను, రేడియోలద్వారాను అవిశ్వాసం, విద్వేషభావం ప్రచారమైన పక్షంలో ప్రభుత్వాదినేతలుగా మనం ఏమి చెప్పినా సంఘర్షణ వచ్చేప్రమాదం ఎప్పుడూ అలాగే వుంటుంది.

"ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మొత్తం సంబంధాలను మెరుగుపరచడం మనలక్ష్యం కావాలి. ఈ ఉభయ దేశాలమధ్య వాణిజ్యం దెబ్బతింది. అది పెరగాలి. ఇండియా, పాకిస్తాన్‌లమధ్య చాలా నదులు ప్రవహిస్తున్నాయి. అవి వివాదానికి హేతువులు కావడం కంటే మన సహకారకృషివల్ల ఉభయ దేశాలను అవి సుసంపన్నం చేయగలవు.

"సహృద్భావం, సదవగాహన వుంటే యింకా పెక్కు విషయాలలో ఉభయులు అంగీకరించగలమని మేము ఆశిస్తున్నామన్నారు.

కోసిగిన్‌కు అయూబ్ కృతజ్ఞత

ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో చూపిన రాజనీతిజ్ఞతకు, దూరదృష్టికి సోవియెట్ ప్రభుత్వానికి, కోసిగిన్‌కు తాము కృతజ్ఞత తెలుపుతున్నామని అయూబ్ అన్నారు.

ఇంకా అయూబ్ ఇలా అన్నారు:

"నేడు ప్రపంచం దృష్టి యావత్తు తాష్కెంట్ నగరంపైవుంది. శాంతియుతమైన, న్యాయ సమ్మతమైన, గౌరవప్రదమైన పద్ధతులపై ఇండియా పాకిస్తాన్‌లు తమ విభేదాలను పరిష్కరించుకొనడానికి చరిత్ర ఇప్పుడు మంచి అవకాశం కల్పించింది.

"ఈ అవకాశాన్ని నిర్మాణాత్మకంగా వినియోగించాలన్న కృతనిశ్చయంతో మేము ఇక్కడకు వచ్చాము.

"సహకార దృక్పథంతో మే మిక్కడకు వచ్చాము. ఇండియాతో విభేదాలను తొలగించుకోవాలని మేము అభిలషిస్తున్నాము గాని పెంచుకొనాలని కాదు.

"ఉద్రిక్తతను సడలించడమే మా ధ్యేయం"

"ఉద్రిక్తతలను సడలించి మా ఉభయ దేశాల ప్రజలలో విశ్వాసాన్ని అభివృద్ధి పరచాలన్నదే మా అభిలాష.

"గౌరవనీయులైన భారత ప్రధాని,ఆయన సహచరులు యిదే అభిప్రాయంతో వుంటారనడానికి నాకు సందేహంలేదు.

"శాంతి పరిస్థితులు నెలకొనడంపైనే 60 కోట్లమంది ఇండియా, పాకిస్తాన్ ప్రజల సౌభాగ్యం ఆధారపడివుంది.

"మా రెండు దేశాలు దీర్ఘకాలంపాటు విదేశీయుల పాలనకింద చాలా కష్టనష్టాలనుభవించాయి. కొన్ని శతాబ్దాల బానిసత్వం తరువాత మాకు స్వాతంత్ర్యం సిద్ధించింది.

"మా శక్తి సామర్థ్యాలను, వనరులను మా ప్రజల సౌభాగ్యంకోసం వినియోగించడానికై మేము శాంతియుతంగా జీవించడం అవసరం. శాంతి మాకు అన్నింటికంటే అత్యంత ప్రధానం.

"శాశ్వత శాంతి స్థాపనకు కృషి చేయాలి"

"అయితే శాంతిని స్థాపించడానికి దానిని కేవలం కోరినంత మాత్రాన చాలదు.అందుకోసం కృషి సాగించవలసి వున్నది. శాంతికి విఘాతం కలిగించే సమస్యలను ఎదుర్కొనడం యిందుకొక మార్గం.

"ఈ సమస్యలను ఎదుర్కొని ఉభయ దేశాల మధ్య శాశ్వతంగా శాంతి వర్ధిల్లడానికి తగిన పరిస్థితులను సృష్టించే బాధ్యత మాపై వుంది.

"అందువల్లనే మాకుగల ప్రధానసమస్యను యిదివరకే ఉభయులమూ ఆమోదించిన సూత్రాల ప్రాతిపదికపై పరిష్కరించుకుంటే అప్పుడు ఇండియాతో నిర్యుద్ధ సంధికి మేము సిద్ధమేనని సమితి జనరల్ అసెంబ్లీలో నేను చిత్తశుద్ధిపూర్వకమైన సూచన చేశాను.

"ఉభయ దేశాలను విడదీసే వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలు గైకొన్నప్పుడే నిర్యుద్ధ ఒడంబడిక అమలుకాగలదు.

ఇండియా పాకిస్తానులు ఎదుర్కొంటున్న సమస్యలు క్లిష్టమైనవనడంలో సందేహం లేదు. అయితే వాటిని శాంతియుతంగాను, గౌరవప్రదంగాను పరిష్కరించడం ఈ ఉభయదేశాల నాయకత్వానికి శక్తినిమించిన పనికాదు.

"సింధునదీజలాల విషయంలో ఇండియా పాకిస్తాన్‌లు ఒప్పందానికి రాగలిగాయి. అది ఏమంత చిన్న సమస్యకాదు, ఇంతేగాక ఇటీవలనే రాన్ ఆఫ్ కచ్ వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు విడిచి పెట్టడానికికూడా మనం అంగీకరించాము. ఇదివరలో మన సరిహద్దుల గుర్తింపు విషయంలోను, యింకా వివాదాస్పదమయిన పెక్కు విషయాలలోను సామరస్యభావంతో పరిష్కారాన్ని సాధించాలనుకున్నాము.

"ఇప్పుడు మన మధ్య ఉద్రిక్తతకు సంఘర్షణకు కారణభూతమైన ప్రధాన సమస్యను ఎందువల్ల మనం ఎదుర్కొనలేము.

"ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటి వనరులు పరిమితమైనవే. మనకున్న వనరులన్నిటినీ మన ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించడానికి వినియోగించవలసి వుంది.

"యుద్ధాన్ని ఇండియా, పాకిస్తాన్‌లు భరించలేవు"

"మనలో ఏ దేశం యుద్ధాన్ని భరించలేదు తన వనరులను యుద్ధసన్నాహాలకు వినియోగించలేదు.

"ఇటీవలి అనుభవంవల్ల మనం బుచ్చిన అభిప్రాయాలకు పరస్పరాభివందనలను తెలియజేశారు.

మీరు ఎప్పుడు చర్చలు జరుపుదామన్నా నేను సిద్ధంగావున్నానని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రధాని శాస్త్రితో చెప్పారు. ఆయన వెంటనే చర్చ జరుపుదామన్నారు

పాకిస్తాన్ ప్రతినిధివర్గం ప్రయివేటు గదిలోకి శ్రీ శాస్త్రిని తీసుకువెళ్ళడానికి అయూబ్‌ఖాన్ తమచుట్టు గుమి గూడిన ప్రజలనుంచి దారితీశారు.

సమావేశం జరిగే ప్రధాన భవనంలో రష్యా ప్రధానికోసిగిన్ ఉభయ నాయకులు వెళ్ళిన తరువాత కొద్దిసేపు ఉండి తరువాత వెళ్ళిపోయారు.

తమ ముఖ్య సలహాదారులుకూడా ఉండగా శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు 40 నిమిషాలు సమావేశం జరిపారు. తరువాతవారు వేరువేరు ద్వారాలగుండా బయటకు వచ్చారు.

అనుకోకుండా శాస్త్రి, అయూబ్‌ల సమావేశం

తాష్కెంట్, జనవరి 4 — చరిత్రాత్మకమైన శిఖరాగ్రసమావేశం ప్రారంభమైన తరువాత వెంటనే నిర్ణీతసమయానికి ముందుగానే ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌లు ప్రయివేట్ చర్చలు జరిపారు. తమ వివాదాలకు శాంతియుత పరిష్కారాన్ని సాధించాలన్న వాంఛను ఉభయ నాయకులు వ్యక్తం చేశారు. ప్రపంచం దృష్టి యావత్తు వారి ఉభయులపై కేంద్రీకృతమైందని సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ చెప్పారు.

50 నిమిషాల సమావేశం పూర్తి అయిందని, శ్రీ కోసిగిన్ ప్రకటించిన తరువాత ఉభయ నాయకులు లేచి ఒకరివైపు ఒకరు వచ్చారు. పత్రికా విలేకరులు, ప్రతినిధులు వారిని చుట్టుముట్టారు. వారు ఉభయులు కరచాలనం చేసికొని పరస్పరాభివాదం చేసుకున్నారు. తమప్రసంగాలలో వెలిబుచ్చిన అభిప్రాయాలకు పరస్పరాభివందనలను తెలియజేశారు.

మీరు ఎప్పుడు చర్చలు జరుపుదామన్నా నేను సిద్ధంగావున్నానని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రధాని శాస్త్రితో చెప్పారు. ఆయన వెంటనే చర్చ జరుపుదామన్నారు

పాకిస్తాన్ ప్రతినిధివర్గం ప్రయివేటు గదిలోకి శ్రీ శాస్త్రిని తీసుకువెళ్ళడానికి అయూబ్‌ఖాన్ తమచుట్టు గుమి గూడిన ప్రజలనుంచి దారితీశారు.

సమావేశం జరిగే ప్రధాన భవనంలో రష్యా ప్రధానికోసిగిన్ ఉభయ నాయకులు వెళ్ళిన తరువాత కొద్దిసేపు ఉండి తరువాత వెళ్ళిపోయారు.

తమ ముఖ్య సలహాదారులుకూడా ఉండగా శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు 40 నిమిషాలు సమావేశం జరిపారు. తరువాతవారు వేరువేరు ద్వారాలగుండా బయటకు వచ్చారు.

అయిదు ఎకరాల రైతు ఆదాయం

ముఖ్యమంత్రి అంచనా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, జనవరి 5—అయిదు ఎకరాల భూమిలో బాగా పండించగల రైతు డిప్యూటీ కలెక్టర్ కంటే అధికంగా సంపాదించగలడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడకు సమీపంలోని రాచిపాడుసభలో ఉపన్యసిస్తూ తమ అంచనా వెల్లడించారు.

కనుక, రైతులు ఉద్యోగులవంక చూడక వ్యవసాయంపైనే తమ శక్తిని కేంద్రీకరించవలెనని ఆయన అభిభాషించారు.

లెవీనుంచి అద్దెమిల్లుల మినహాయింపు

తెనాలి సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి5—గుంటూరుజిల్లా అద్దెవర్కింగ్ రైస్‌మిల్లులవారి అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, కృష్ణ, తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లా సంఘాల సభ్యుల విస్తృత సమావేశం ఇక్కడి స్వరాజ్య టాకీస్‌లో శాసనసభ్యులు శ్రీ నన్నపనేని వెంకటరావు అధ్యక్షతన మొన్న జరిగినది. అద్దెవర్కింగ్ మిల్లులను లెవీ ఉత్తర్వునుంచి మినహాయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ వీరు తీర్మానించారు.

అద్దెవర్కింగ్ మిల్లులవారు చట్టబద్ధంగా వ్యవహరించి దొంగ వ్యాపారానికి తావివ్వకుండా చూచే బాధ్యత వహించి, ప్రతి అద్దెవర్క్ మిల్లర్ నిజాయితీ ప్రవర్తించవలసినదిగా కోరుతూ సమావేశంలో మరొక తీర్మానము చేశారు.

ఈకింది కార్యవర్గాన్ని ఎన్నుకొని రాష్ట్ర హైర్‌వర్కింగ్ రైస్‌మిల్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. శ్రీయుతులు ఈపర లక్ష్మీనారాయణ అధ్యక్షులు, అన్నే విద్యాసాగర్ ఉపాధ్యక్షులు, పి. కృష్ణారావు, రాళ్ళబండి సూర్యనారాయణ, కార్యదర్శులు, తుమ్మల గోపాలకృష్ణయ్య కోశాధికారి. సభ్యులు: నూరపనేని వెంకట్రావు, రెడ్డి సత్యం, గడ్డి వెంకట కృష్ణయ్య, గన్లంకి అచినారాయణ, ఎం. వి. కృష్ణంరాజు, టి, పాండురంగారావు, నూరెల అప్పారావు, పల్లప్రోలు సాంబయ్య, కొల్లి సుబ్బయ్య, నూరత్తు వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళు సత్యనారాయణ, కంధంపాటి మధుసూదనరావు,కామిని అయ్యన్న.

కోహిమా, జనవరి 4 — నాగభూమిలో కాల్పుల విరమణ గడువును వచ్చే ఏప్రిల్ 15వ తేదీవరకు విస్తరించినట్టు నేడిక్కడ అధికార రీత్యా తెలిసింది.

ఈ పాఠం నేర్చుకొనవలసివుంది. మన ప్రజలు కోరేవి, వారికి మనం యిచ్చువలసినవి జీవించడానికి సాధనాలుగానే, మరణించడానికి సాధనాలు కావు.

"తాష్కెంట్ సమావేశం శాంతికి నాందికావాలి"

"ఈ సమావేశం శాంతికి నాందికావాలి. ఇక్కడ నుంచి మన ప్రజలకు ఆశాపూరిత సందేశాన్ని అందజేద్దాము.

"మన ఉభయదేశాల మధ్య శాంతియుతంగాను, గౌరవప్రదంగాను పరిష్కరించుకొనాలని సమస్యలేవు. మనం చిత్తశుద్ధితో వాటి పరిష్కారానికి కృషిచేయాలి.

"శాంతికి షరతులు న్యాయం, సమానత్వం. ఈ షరతులను దేశాలు నేర్చుకుని గౌరవించాలి.

"ఈ సమావేశాన్ని సిసలైన శాంతి సమావేశంగా రూపొందించడానికి మేము పూర్తిగా సహకరిస్తామని కోసిగిన్‌కు, భారత ప్రధాని శాస్త్రికి హామీయిస్తున్నాము",

న్యూయార్క్‌లో రైల్వే సమ్మె

35 వేల మందిచే

న్యూయార్క్, జనవరి 5—న్యూయార్క్‌లో నాల్గురోజులుగా 35 వేలమంది అండర్ గ్రౌండ్ రైల్వే కార్మికులు, బస్సు డ్రయివర్లు సమ్మె చేస్తున్నారు. నగరంలో రవాణా స్తంభించిపోయింది.

సమ్మె కారకుడు శ్రీ మైకేల్ క్విన్‌ను నిన్న అరెస్టుచేశారు.

జగత్యాల్ సమీపంలో బస్సు ప్రమాదం

డ్రైవరుతో సహా 14 మంది ప్రయాణీకులకు గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— కరీంనగర్ జిల్లా జగత్యాల్ గ్రామానికి నాలుగుమైళ్ళ సమీపంలో పోతవరంవద్ద ఆర్. టి. సి. బస్ ఒకటి నేటి ఉదయం ప్రమాదానికి గురయి డ్రైవర్‌తోసహా 14గురు ప్రయాణీకులు గాయపడ్డట్టు నేడు ఇక్కడ పోలీస్ కార్యాలయానికి చేరినవార్తనుసరించి తెలుస్తున్నది.

ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్ వరంగల్ నుంచి నిజామాబాద్‌కు వెడుతుండగా రోడ్డు ప్రక్కనవున్న ఒక చెట్టుకు ఢీ కొనడంవల్ల ఈ దుర్ఘటన జరిగింది.

గాయపడ్డవారిలో ఏడుగురు స్త్రీలు కలరు. మరి ముగ్గురు ప్రయాణీకులకు ఎముకలు విరిగివుండవచ్చుననే అనుమానంతో వెంటనే జగత్యాల్ ఆసుపత్రికి పంపించారు.

తరువాత అంబులెన్సు కారులో వారిని కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపుతారు.

శ్రీ మొహియుద్దీన్ మృతికి ఆంధ్ర మంత్రుల సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— కేంద్రపౌరవిమానయాన శాఖ డిప్యూటీమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ మరణానికి సంతాపసూచకంగా ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాలను అవనతంచేశారు. శ్రీ మొహియుద్దీన్ నేటి ఉదయం ఢిల్లీలో మరణించారు.

రెవిన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి విచారాన్ని వెలిబుచ్చుతూ సంతాప సందేశం పంపారు.

తెలంగాణా ప్రజలకు, దేశంలోని ముస్లింలకు శ్రీ మొహియుద్దీన్ ఎనలేని సేవచేశారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య చెప్పారు.

గుంటూరులో కేంద్రమంత్రుల కార్యక్రమం వివరాలు

గుంటూరు, జనవరి 5— కేంద్ర మంత్రులు సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్య తెనాలి నుంచి ఏరవతేదీ ఉదయం 8-30గంటలకు ఇక్కడకు వస్తారు. రొమ్మిదినుంచి పదకొండు గంటలవరకు, ఏకా దండయ్య హాల్‌లో జరుగు కార్మిక సదస్సులో పాల్గొంటారు 11-30 గంటలకు, కృష్ణా పిక్చర్ పాలెస్‌లోజరిగే హరిజన క్రైస్తవ కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తారు. 12-15 గంటలకు లక్ష్మీ పిక్చర్ పాలెస్‌లో యువజన సమావేశాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు బార్ అసోసియేషన్ వారి సమావేశంలో మాట్లాడతారు. సాయంత్రం మూడు గంటలకు అండమాన్ సందర్శించి 4-15 గంటలకు హరిహరమహల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అయిదు గంటలకు అక్కడినుంచి ఊరేగింపు; 5-30గంటలకు గాంధిపార్కులో బహిరంగ సభ; పురపాలక సంఘంవారిచే సన్మానపత్ర సమర్పణ.

తెనాలిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం: ఆరవ తేదీన

తెనాలి, జనవరి 5—ఆరవతేదీ ఉదయం 11-30 గంటలకు తెనాలి పట్టణ, తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఇక్కడి స్వరాజ్య టాకీస్‌లో గుంటూరు జిల్లా కోర్టు రేటిన్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ అధ్యక్షతన జరుగుతుందని, కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, నల్లపులిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఉపన్యసిస్తారని టౌన్ కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ మామిడి కోటేశ్వరరావు తెలియజేశారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జనవరి 4—

ఓపెనింగ్	26.65
క్లోజింగ్	26.65

తాష్కెంట్ సభ భవితవ్యం

7వ తేదీవరకు కొనసాగితే ఫలప్రదం కాగలదట

న్యూఢిల్లీ, జనవరి 5 —ఈ నెల ఏడవ తేదీ దాటిన తర్వాత కూడా తాష్కెంట్ సమావేశం కొనసాగిన పక్షంలో, భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ల మధ్య జరుగుతున్న చర్చలు ఫలప్రదం కాగలవని పాకిస్తాన్ వర్గాలవారు చెప్పినట్టు చెకోస్లొవాకియా వార్తా సంస్థ "సిటెకా" విలేకరి తాష్కెంట్ నుంచి వార్త పంపాడు.

ప్రధాని శ్రీ శాస్త్రి, అయూబ్‌ఖాన్‌ల మధ్య నేడు జరిగిన చర్చలు విఫలం కాలేదని, ఇద్దరు నాయకులు రేపు కూడా సమావేశమైతే సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనగల రనడంలో సందేహం లేదని తాము విశ్వసిస్తున్నట్టు పాక్ వర్గాలవారు పేర్కొన్నారు.

క్లామ నివారణ

(1 వ పేజీ తరువాయి)

నని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలోగల నీటి పారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. రాయలసీమలో దాపుత్వకానికి ప్రత్యేకపథకాన్నిప్రభుత్వం చేబూనాలన్నారు. యంత్రసహాయంతో వ్యవసాయ కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. ప్రభుత్వ రంగంలో కేంద్రం సహాయంతో ఖనిజాలకు సంబంధించిన పరిశ్రమలు నెలకొల్పాలన్నారు.

మంత్రులకు శ్రీ చిదంబరరెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లాపరిషత్ సమావేశంలో చైర్మన్ శ్రీరామచంద్రారెడ్డి స్వాగత పత్రాలు సమర్పించారు.

సుప్రీంకోర్టుకు కాశ్మీర్ ప్రభుత్వం అప్పీల్ పిటిషన్

జమ్మూ, జనవరి 5— [illegible] మహమ్మద్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో కాశ్మీర్ హైకోర్టు ఫుల్‌బెంచిఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయడానికి అడ్వకేట్ జనరల్ శ్రీ సింగ్ నిన్న అనుమతి కోరారు. ఆయన ఈ మేరకు ఒక దరఖాస్తును హైకోర్టులో దాఖలుచేశారు.

బ్లాక్‌పైచేసిన అవినీతి ఆరోపణలను విచారణ జరుపుతున్న కమిషన్‌ను నిరోధిస్తూ హైకోర్టు ఉత్తరువు చేసింది.

అరవతేదీన తిరిగి ఇండో-పాక్ సైనికాధికారుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 5— సాయుధ సిబ్బంది ఉపసంహరణను గురించి చర్చించే నిమిత్తం ఇండియా, పాకిస్తాన్ సైనిక ప్రతినిధులు సమితి అధ్వర్యం కింద ఈనెల అరవతేదీన అమృతసర్‌లో సమావేశం కానున్నారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటనలో మార్పు

హైదరాబాద్, జనవరి 5 [illegible] గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, [illegible] మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ రాయలసీమ పర్యటనకాలాన్ని తగ్గించుకొని జనవరి ఏడవ తేదీ ఉదయానికి హైదరాబాద్ చేరుకుంటున్నారు.

ఆంధ్రప్

రోడ్డు రవాణా పరిశ్రమకు వేతన నిర్ణయ సంఘం

విజయవాడలో కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

విద్యుచ్ఛక్తి, చర్మకారులకు కూడా వేజ్‌బోర్డు

సినిమా సిబ్బందికి అధ్యయన బృందం నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 4—

రోడ్డు రవాణా, విద్యుచ్ఛక్తి, చర్మకార పరిశ్రమల కార్మికులకు వేతన నిర్ణయ సంఘాలను నియమించాలని నిర్ణయించినట్టు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ప్రకటించారు.

సినిమా పరిశ్రమకు వేతన నిర్ణయసంఘం నియామకం సమస్యను పరిశీలించడానికి అధ్యయన బృందాన్ని కూడా నియమించినట్టు ఆయన వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ గుమస్తాల సంఘం ఆంధ్రప్రాంతీయ మహాసభకు శ్రీ సంజీవయ్య నేటి సాయంత్రంఇక్కడ కృష్ణా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రారంభోత్సవం చేస్తూ పై ప్రకట నచేశారు.

శ్రీ సంజీవయ్య ప్రకటనకు మహాసభకు హాజరయిన వేలాది కార్మికులు, గుమాస్తాలు పెక్కు పర్యాయాలు హర్షామోదాలు తెలుపుతూ జయగీతిలాగా నినాదాలను యిచ్చారు.

గుమస్తాల సంఘం కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు స్వాగతం చెప్పారు. పట్టణంలోని పెక్కు కార్మికసంఘాల తరపున నాయకులను పుష్పమాలాంకృతులను చేశారు.

ఇంతకుపూర్వం సంఘం అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు అధ్యక్షోపన్యాసం యిస్తూ రోడ్డురవాణా కార్మికులకు వేతన సంఘం నియమించాలని కోరారు.

ఆర్. టి. సి. కార్మికులకు బోనస్ చెల్లించాలని శ్రీ వేదుల అభ్యర్థించారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పరిశ్రమలలో కరువు భత్యం చెల్లింపు పై జీవన వ్యయసూచిక దృష్ట్యా నూటికి 75 పాయింట్లకు మేరకు "న్యూట్రలైజేషన్"ను ప్రవేశపెట్టకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు.

ఆర్.టి.సి. పరిశ్రమకు సంబంధించి నంతవరకు ఈ విధమైన సమావేశం దాదాపు మున్నెన్నడు జరగలేదనే అభిప్రాయం కలిగేంత నిండుగా ఈ ప్రాంతీయ మహాసభ జరిగింది.

శ్రీ సంజీవయ్య ఉత్తేజకర ప్రసంగం చేయడం సభ వాతావరణానికి మరింత నిండుదనం, శోభను కూర్చినది.

కోటాసుకోట్ల కార్మికులు, ఫ్యాక్టరీలలోను పొలాలలోను నిరిసంపదలను, బంగారు పంటలను పండించి దేశ సౌభాగ్యానికి సోపానాలను నిర్మిస్తున్నారని అన్నారు "

"అయితే ఘర్మజలం పోని పనిదినంటలను పండించి, నీరిని ఎల్లకడల వెదజల్లి, సుఖశాంతులను సమాజానికి ప్రసాదించే ఆ కార్మికుని జీవనస్థితిని గురించి, నాయకులు ఆలోచిస్తున్నారా? గ్రామికులు, హలికులు, రమ్యహర్మ్యాలను నిర్మిస్తారేగాని తాము మాత్రం వందులు కూడా నివసించడానికి యోగ్యంకాని వాటిలో వుంటున్నారని ఒక పర్యాయం యోచిస్తారా?

"కన్న బిడ్డకు వైద్య సదుపాయం కల్పించుకోలేక కాయకష్టం చేసేవాడు పడే అవేదనను ఒక్కసారైనా మనసారా మననం చేస్తారా ?

"వారి జీవన పరిస్థితులను గురించి ఆలోచించవలసిన బాధ్యతను, నగ్నసత్యాన్ని గుర్తెరిగి వ్యవహరించాలి." అని శ్రీ సంజీవయ్య అన్నారు. ఇదే నాయకుల విద్యుక్త ధర్మం ఉద్బోధించారు. అత్యయిక పరిస్థితి అని దర్బోపన్యాసాలు తగదు అనిఅన్నారు.

"కార్మికుడు, కర్షకుడు కన్నీరు నించితే, రక్తాన్ని స్వేదంగా మార్చి సుందర సృష్టికి అందచందాలు తీర్చి దిద్దకపోతే, ఉత్పత్తిక్రమాన్ని కొనసాగించకపోతే విశ్వం స్తంభిస్తుంది. జనవళి క్షోభిస్తుంది. భేదం, క్లేశం మృత్యుస్వత్వం చేస్తాయి"అని శ్రీ సంజీవయ్య మానవతతో తరంగితమైన ప్రసంగాన్ని చేశారు.

సుందర సౌధాలను, మానవ కల్పిత సాగరాలను సృజించే లక్షలాది కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరచవలసిన ఆవశ్యకత వున్నదని అన్నారు.

ఇంతవరకు ప్రభుత్వం 18 వేతన నిర్ణయ సంఘాలను నియమించిందని. తాను కార్మిక శాఖకు వచ్చిన విదప ఏడు కొత్తగా వేతన నిర్ణయాకసంఘాలను నియమించడం జరిగినదని ఆయనఅన్నారు.

ఆర్. టి. సి. కార్మికులకు బోనస్

ఆర్.టి.సి. కార్మికులు బోనస్ చెల్లింపుకు అర్హులని శ్రీ సంజీవయ్య వివరించారు. ఈ విషయంలో కేంద్రం నిర్ణయాన్ని తాను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశానని. త్వరలో రాష్ట్రప్రభుత్వం నిర్ణయం గైకొన గలదని ఆశిస్తున్నానని అన్నారు.

సువంపటితులై యి, క్రమశిక్షణతో ప్రజాస్వామిక పద్ధతులతో కార్మిక వర్గం ఎలాగే తీ తమ కష్టసుఖాలను వెల్లడించాలని ఆయన హెచ్చరించారు.

ప్రజాభిప్రాయం వెల్లువై ఉప్పొంగితే ఆ మహాప్రవంతికి ఎదురీదాలని భ్రమిస్తే మునుపుముంచుకురాక తప్పదని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

కేంద్ర సప్లయి శాఖామంత్రి శ్రీ కొత్తరఘురామయ్య మాట్లాడుతూ దేశానికి హరిజనుడు, లేదా హరిజన హృదయంగల నాయకుడు అవసరమని అప్పుడే నూటికి 90మంది నిరుపేదలుగా వున్న దేశంలో ప్రజల బాధలను, సుఖదుఃఖాలను పంచుకొనగలరని అన్నారు.

కృష్ణా జిల్లాలో రెండవపంటకు నీరు

28,394 ఎకరాలకు లభ్యంకాగలదని కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జనవరి 5— కృష్ణా జిల్లాలో రెండవపంటకు 28,394 ఎకరాలకు రెండవ పంటకు నీరుసరఫరాచేయడంజరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్ చెప్పారు. బందరు తాలూకాలో 4 262 ఎకరాలకు, దివితాలూకాలో 3,656 ఎకరాలకు గుడివాడతాలూకాలో 2,276 ఎకరాలకు, కైకలూరు తాలూకాలో 17,900 ఎకరాలకు నీరు లభ్యమవుతుంది

ఎరువుల దిగుమతికి పొగాకు ఎగుమతిదార్లకు అవకాశం

విజయవాడలో కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

"బ్లీడింగ్ మద్రాసు" నిల్వల విడుదలకు తోడ్పడగలమని శ్రీ సంజీవయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 4—

పొగాకు ఎగుమతి ప్రోత్సాహకచర్యక్రింద ఎరువుల దిగుమతికి అనుమతించే ప్రతిపాదన పరిశీలనలో వున్నట్టు కేంద్ర సప్లయిశాఖ మంత్రి శ్రీ కొత్తరఘూమయ్య నేడిక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ "బ్లీడింగ్ మద్రాసు" ఉత్పత్తిదారుల మహాసభలో శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.

శ్రీ రఘురామయ్య అధ్యక్షత వహిస్తూ, శ్రీ సంజీవయ్యకు తాను కోస్తా ఆంధ్రజిల్లాల పర్యటన "బ్లీడింగ్" మద్రాసు ఉత్పత్తి దారుల సభతో ప్రారంభం కావడం "మనోరంజకం"గా వున్నదని హాస్యోక్తి పలికారు.

బ్లీడింగ్ అంటే ఇంగ్లీషులోని అర్థం అందరికి తెలిసినదేనని పినిగివేసారిన వారి హృదయావేదనను, హతాశులైన వారి సమాజానికి అది వర్తిస్తుందని అందుచేత "బ్లీడింగ్" మద్రాసుకంటె ఆంధ్ర అని అనడం సముచితంగా వుండగలదని ఆయన చలోక్తి విసరారు.

పారిశ్రామిక ప్రగతిలో మద్రాసు "బ్లీడింగ్" కాదని, "లీడింగ్" అని అన్నారు.

ఎగుమతులలో మాంద్యం రావడానికి కత్తి సరకులను పంపడం ఒక కారణం అని ఆయన వివరిస్తూ తేయాకుకు బదులు "రంపపుపొట్టు"ను ఎగుమతిచేసిన సంఘటనను వెల్లడించారు.

"బ్లీడింగ్" మద్రాసు రకం చేనేత వస్త్రాల నిల్వలు పేరుకుపోవడానికి బహుళ అనునిత్యం మారుతున్న అభిరుచులకు అనుగుణంగా వస్త్రాల వన్నె చిన్నెలు మారకపోవడం కారణం కావచ్చునని అన్నారు.

అమెరికా, థాయిలెండ్ మున్నగు దేశాలలో రోజురోజుకు అభిరుచులు మారిపోతాయని, మన దేశంలో వంశపారంపర్యంగా అవాలాలు, అలవాట్లు కట్టుబాట్లు, వేషభాషలు సంస్కృతి వారసత్వంలాగా వస్తుందని శ్రీ రఘురామయ్య అన్నారు.

అందుచేత చేనేత పారిశ్రామికులు విదేశాలలోని అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలను ఉత్పత్తి చేయాలని కోరారు.

పెద్దఎత్తున నిల్వలు పేర్కుపోవడానికి కేంద్రానికి కారణం చూపించాలని, ఆ విషయంలో నన్ను చెప్పాలని అన్నారు. విదేశాలలోని మార్పులను గుర్తించడానికి పరిశీలక బృందాలను పంపాలని సూచించారు. చేనేత పరిశ్రమకు తమ తోడ్పాటు వుండగలదని హామీ నిచ్చారు.

చేనేత పారిశ్రామికులకు వేతన సంఘం

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు వేతన నిర్ణయ సంఘం నియమించాలా, అవసరం లేదా అని పరిశీలన చేయడానికి అధ్యయన బృందాన్ని నియమించినట్టు తెలిపారు.

అధ్యయన బృందంలో కేంద్ర కార్మిక వాణిజ్య మంత్రిత్వ శాఖల అధికారు లిద్దరున్నారు. రెండు మూడు నెలలలో వారు సూదనలు చేస్తారు.

"బ్లీడింగ్" మద్రాసు వస్త్రాల నిల్వలను విడుదలచేసి, విదేశాలకు ఎగుమతి చేయడానికి తగు కృషి చేయగలమని ఆయన అన్నారు. కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయిషాతో తాను, శ్రీ రఘురామయ్య కూడా మాట్లాడగలమని అన్నారు.

చేనేత రక్షణ కృషికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఎంతో ముఖ్యమని అన్నారు.

ఇంతకుపూర్వం శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ "శ్రీ కొత్త రఘురామయ్య ఆప్రధానదళపతి, పొగాకు పరిశ్రమ నిరుడు సంక్షోభాన్ని ఎదుర్కొనగా దానిని పరిష్కరించడానికి సాహసంతో వర్తకులు గైకొన్నారని అన్నారు. అయితే శ్రీ రఘురామయ్య తమ ప్రసంగంలో ఈప్రస్తావన తీసుకుచ్చి, ఆంధ్ర దేశానికంతకు ఆపద్బాంధవుడు శ్రీ సంజీవయ్య అని చతురోక్తిగా అన్నారు.

75 లక్షల రూపాయల విలువగల బ్లీడింగ్ మద్రాసు నిల్వవున్నదని శ్రీ కోటయ్య వివరించి తక్షణం సహాయం అవసరమని అభ్యర్థించారు.

శ్రీ తాళ్ళ కోటయ్య స్వాగతం చెబుతూ జపాన్, హాంగ్‌కాంగ్‌ల పోటీవలన ఈ పరిశ్రమ దెబ్బతిన్నదని చేనేత వస్త్రాల ఎగుమతి సంస్థ చెబుతున్నదని అన్నారు.

అమెరికాకు వాణిజ్య ప్రతినిధి వర్గాన్ని పంపాలని సూచించారు. బ్లీడింగ్ మద్రాసు చేనేత సంఘం తరపున వేటపాలెం బ్లీడింగ్ మద్రాసు ఉత్పత్తిదారుల సంఘం తరపున వినతి పత్రాలను సమర్పించారు.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు :

శ్రీ రఘురామయ్య హెచ్చరిక

విజయవాడ పౌరసభ్యులతో శ్రీ దుర్గామల్లేశ్వరి స్కూల్ను, శ్రీ దుర్గామల్లేశ్వరి యండూరి రామలింగేశ్వరరావు ఓరియంటల్—హైస్కూల్‌గా నూతన నామకరణంచేసిన సందర్భంలో శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను తగు మార్పులు చేయకుండా వుంచిన పక్షంలో ప్రభుత్వశాఖలు పతనోన్ముఖంగా వున్నట్టు అవి కూడా వుండగలవని హెచ్చరించారు. ప్రజలు విశ్వవిద్యాలయాల స్వతంత్రప్రతిపత్తిని పరిరక్షించడానికి ప్రజలు ప్రజాస్వామ్యయుతంగా అభిప్రాయాలను అభివ్యక్తీకరించాలని అన్నారు. తగు సవరణలు జరగకపోయిన పక్షంలో యువతరాల భవిష్యత్తు దెబ్బతినగలదని అన్నారు.

ప్రధాని సూచించినట్టు రాష్ట్రప్రభుత్వం, కేంద్ర విద్యామంత్రిత్వ శాఖల సమాలోచనలు సత్ఫలితాలను చేకూర్చగలవనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

శ్రీ యండూరి రామలింగేశ్వరరావు హైస్కూల్‌కు 25 వేలు విరాళంగా ఇచ్చారు. శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు పాఠశాల అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

వాణిజ్యమండలి సన్మానం

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య శ్రీ కొత్త రఘురామయ్యలకు విజయవాడ పరిశ్రమలు, వాణిజ్య మండలి ఆధ్వర్యాన నేటి సాయంత్రం సన్మానం జరిగినది.

సభకు పట్టణంలో, వాణిజ్యవేత్తలు, పారిశ్రామికులు హాజరయి కేంద్ర మంత్రులకు సన్మాన పత్రాలను, పూలమాలలను సమర్పించారు.

వాణిజ్య మండలి తరపున శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు స్వాగతమిస్తూ వర్తకుల ఇబ్బందులను వివరించారు.

సన్మానానికి శ్రీ సంజీవయ్య సమాధానం చెబుతూ మొత్తం వాణిజ్యవర్గం పట్ల ప్రభుత్వం అపోహతో వ్యవహరించడం తగదని. అందరూ దొంగలుగా భావించడం సహేతుకం కాదని అన్నారు.

అయితే వర్తకులు కూడా స్వీయ క్రమశిక్షణను, కట్టుబాట్లను నిర్ణయించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రభుత్వం గౌరవ మర్యాదలతో వారిపట్ల వ్యవహరించాలని కోరారు.

శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ మద్రాసుతో పోల్చితే ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి వెనుకబడివున్నదని, ఒక్క అవడిలోని పరిశ్రమలతో సరిసమానంగా నయినా ఆంధ్ర అభివృద్ధిని సాధించలేదని అన్నారు. పారిశ్రామికీకరణకు అనువైన వాతావరణం ప్రోత్సాహం, ప్రోద్బలం లభించాలని సూచించారు. ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో పరిశ్రమలను నెలకొల్పాలనే దోరణికి స్వస్తి చెప్పే విధంగా వ్యవహరించాలని అన్నారు.

వాణిజ్య మండలులు భయ సందేహాలు లేకుండా నిర్భయంగా మంత్రులను, ప్రభుత్వ విధానాలను విమర్శించాలని శ్రీరఘురామయ్య అన్నారు.

జపాన్ 50 సంవత్సరాలలో అపూర్వమైన అభివృద్ధిని సాధించినదని, అత్యాయిక పరిస్థితి దృష్ట్యా మనంకూడా అన్ని రంగాలలోను సర్వతోముఖ ప్రగతిని సాధించాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ మద్దినుదనసనం మాట్లాడుతూ వాణిజ్య మండలులు నిర్మొహమాటంగా విమర్శలు చేస్తున్నవని అన్నారు.

రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగాలు

శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో కేంద్ర సప్లయి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య "విదేశాంగ విధానం" పై మాట్లాడుతూ ఇండియా అనుసరిస్తున్న అలీనవిధానం ప్రపంచానికి నేడు శిరోధార్యంగా రూపొందిందని అన్నారు. అమెరికా, రష్యాలు సయితం అలీన విధానం వైపుకు ఆకర్షించబడుతున్నాయని ఆయన పేర్కొంటూ, అందుకు తాష్కెంట్ సమావేశం, ఇండో-పాక్ వైఖరిపై అమెరికా వైఖరిని నిదర్శనగా పేర్కొన్నారు.

అలీన విధానంవిమర్శకులు ఇండియాలోనే వున్నారని అన్నారు.ప్రపంచ కూటాలు చిన్నాభిన్నం అవుతున్నవని అన్నారు. చైనా రష్యా సంబంధాలలో మార్పు ఆఫ్రికన్ రాజ్యాలలో అలీన విధానంపైపు మొగ్గు మున్నగు అంశాలను వివరించారు.

అగ్రరాజ్యాలకు ఉపగ్రహ రాజ్యంగా వుంటే స్వేచ్ఛను కోల్పోవడం జరగగలదని అన్నారు.

రష్యా, అమెరికాలు క్రమేణా సన్నిహితం కాగలవని, చైనా పాలకుల రాజ్య విస్తరణ కాంక్ష, జాతీయ దురహంకారం అత్యధిక భావిలో ప్రపంచానికి మరొక హిట్లరును, ముస్సోలినీ తయారుచేయగల ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

అలీన విధానాన్ని కొనసాగిస్తూ సైనికంగా ఒరియమైన దేశంగా రూపొందించాలని శ్రీ రఘురామయ్య సూచించారు.

శ్రీ సంజీవయ్య "అంతరింగిక సమస్యలపై" మాట్లాడుతూ 1962 లో చైనా దురాక్రమణ వల్ల జాతీయ సమైక్యత సాధించడం జరిగినదని అదేవిధంగా, పాకిస్తాన్ దురాక్రమణ సమయంలో మొత్తం జాతి ఒక్కటిగా నిలబడినదని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఏశక్తి ఇండియా పై కాలుదువ్వినప్పటికి జాగృతమైన జాతి శక్తి సంపన్నత ముందు నిలవజాలదని అంతర్వాహినిగావున్న జాతీయ దృక్పథం పెల్లుబకడం జాతి ప్రాణస్పందనకు నిదర్శనమని శ్రీ సంజీవయ్య అన్నారు.

సైనికంగా ఇండియా బలోపేత శక్తిగా రూపొందాలని శ్రీ రఘురామయ్య వెలిబుచ్చిన అభిప్రాయాన్ని శ్రీ సంజీవయ్య సమర్థిస్తూ, కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు ఈ విధంగా మాట్లాడడం విస్మయం కలిగచేస్తున్నదని ప్రశ్నించారు.

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యల గౌరవార్థం "ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ నేటి రాత్రి విందు చేశారు.



విజయవాడలో చేనేత పారిశ్రామికుల సభ సందర్భంలో "బ్లీడింగ్ మద్రాస్'' వస్త్రాలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రులు శ్రీ డి సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్య, తదితరులు

గాడిచర్లవారి జీవిత చరిత్ర

ఆంగ్లంలో ప్రచురణకు నిర్ణయం

విజయవాడ, జనవరి 0—గ్రంథాలయోద్యమం నాయకులు కీర్తిశేషులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జీవిత చరిత్రను శ్రీ హరి అదిశేషుచే సంగ్రహంగా ఆంగ్లంలో వ్రాయించి ప్రచురించ వలెనని మొన్న హైదరాబాద్‌లో శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్య నిర్వహణ సమితి తీర్మానించినది.

సమావేశంలో వేరొక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల శాసనం అమలుజరుగుతున్న తీరును పరిశీలించి నివేదిక సిద్ధపరచ నిర్ణయించి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. రాఘవరెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ కె. రామకృష్ణారావు సహకారం అభ్యర్థించడం జరిగినదని కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం నేడిక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

లార్డ్‌ఫెన్నర్ బ్రాక్వే జనవరి నాలవ తేదీన చెంగుహాలులో భారత్ ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు.

"ముడిసరకులకు విదేశాలపై ఆధారపడరాదు"

విజయవాడలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 5—ముడిపదార్థాల కోసం నిదేశాలపై ఆధారపడక, దేశంలో లభ్యమయ్యే ముడిపదార్థాలతో ఉత్పత్తిని పెంపొందించాలని నేటి రాత్రి పారిశ్రామిక వాటిలో పేరమౌంట్ వాటర్‌ఫ్రూఫ్ ప్రోడక్ట్సు సంస్థను ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్ర సప్లయి శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఉద్ఘాటించారు.

శ్రీ అకి ఆంజనేయులు స్వాగతం చెప్పారు.

సభకు"ఆంధ్రజ్యోతి"మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. యల్. యన్. ప్రసాద్, రిజర్వ్ బ్యాంకి డైరక్టర్ శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ అనుమోలు శేషగిరిరావు, శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, శ్రీ అస్తాన్ ప్రభృతులు హాజరయ్యారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతవహిస్తూ, పరిశ్రమలు విస్తృతంగా అభివృద్ధిపొందాలంటే దేశంలో జనిజం, సదులు, విద్యుచ్ఛక్తి ముఖ్యవనరమన్నారు.

యంత్రసామగ్రితో, నిపుణులైన కార్మికులు కూడ పరిశ్రమాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు.

భారతదేశ కార్మికులు నిపుణతకు విదేశాలలో పేరుపొందారని ఆయన ప్రశంసించారు.

పరిశ్రమలు దేశాభివృద్ధికి దోహదం చేసేవిగా వుండాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు.

మంత్రి శ్రీ రఘురామయ్య ఉత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ, కిమ్యూనిజ్జు,కిమ్యూనిస్థేతరదేశాలలోవర్యటించామని కార్మికుడు ఉదయంనుంచి సాయంత్రం వరకు శ్రమించినదినచేసినవారి ఆర్థికస్థోమతును అభివృద్ధి పరుచుకుంటున్నారని ఆయన వివరించారు.

పశ్చిమ జర్మనీ పది సంవత్సరాల క్రితం నిర్జీవమైఉండేదని, నేడు అనేక పరిశ్రమలకు అలవాలమైందని ఆయన అన్నారు.

జపానులో ముడిపదార్థాలు సృష్టించుకొని రకరకాల పరిశ్రమలు అభివృద్ధిపరచుకున్నారని అన్నారు.

ఇంతకుపూర్వం శ్రీ మాజేటి వీరరావు ప్రసంగిస్తూ ఈ నూతన సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ స్థానం ఆక్రమిస్తుందని ఆయన వివరించారు.

శ్రీ మాజేటి నారాయణరావు మంత్రులకు పూలమాలలు సమర్పించారు.

శ్రీ కాళంగి మురళీకృష్ణ వందన సమర్పణ చేశారు.

ఏలూరు, జనవరి 5—ఆంధ్ర హరిజన నాయకులు. కార్యకర్తల సదస్సు శ్రీ నంబూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇక్కడి వెంకట్రామ టాకీస్‌లో ఎనిమిదవ తేదీ సాయంత్రం మూడు గంటలకు జరుగుతుంది. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సదస్సును ప్రారంభిస్తారు.

కృష్ణా జిల్లాలో ప్రతి పంచాయతీకి చౌకడిపో

జిల్లా సప్లయిల శాఖాధికారి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, జనవరి 5—

కృష్ణా జిల్లాలోని ప్రతి పంచాయతీ గ్రామంలోను వెంటనే ఒక చౌకడిపో ప్రారంభిస్తామని జిల్లా సప్లయిల అధికారి శ్రీ ఎస్ దారాసింగ్ చెప్పారు.

కేరళకు 5,191 టన్నుల ఉప్పు బియ్యం, హైదరాబాద్‌కు 6,598 టన్నులు, బిహార్‌కు 1,042 టన్నులు. అనంతపురంకు 945 టన్నులు. మైసూరుకు 880 టన్నులు, చిత్తూరుకు 556 టన్నులు కడపకు 547 టన్నులు బియ్యాన్ని కృష్ణా జిల్లా నుంచి గత నెలలో ఎగుమతి చేయడం జరిగిందన్నారు. ఇది కాక ఈ నెలలో 33,750 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు.

గత నెల 24 వ తేదీన జిల్లాలో చక్కెర కార్డులు గల వారికి అమ్మడానికి 1310 క్వింటాళ్ల కనగపప్పును విడుదల చేసినట్టు ఆయన చెప్పారు. సంక్రాంతికి మరి 15 వందల క్వింటాళ్లను విడుదల చేస్తామన్నారు.

కనగపప్పు చిల్లర ధర విజయవాడలో కిలో 87 పైసలు, బందరులో 88 పైసలు, గుడివాడలో 87 పైసలు ఉంది. కార్డు గల వారికి మూడు కిలోల పప్పును ఇస్తారు.

పట్టణానికి సంబంధించిన పంచదార, గోధుమ వగైరా పంపిణీని సివిల్ సప్లయిస్ తహసిల్దార్ చూస్తామన్నారు.

పట్టణంలో బియ్యం అమ్మకానికి 99 డిపోలు ఉన్నాయని, రెవిన్యూ డివిజనల్ అధికారి కంట్రోలులో ఇవి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

నెహ్రూ కల్చరల్ అసోసియేషన్

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, జనవరి 5—యోగ్న సాయంత్రం ఇక్కడ "నెహ్రూ కల్చరల్ అసోసియేషన్"కు శాసన సభ్యులు డాక్టర్ టి.వి.ఎన్. చలపతిరావు అధ్యక్షతన మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. బుద్దున్ ప్రారంభోత్సవం జరిపారు.

డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ ఇటువంటి సంఘాలు విస్తరిల్లి "నెహ్రూకల్చరల్" అభివృద్ధి చెందవలెనన్నారు. శ్రీ కె రామకోటేశ్వరరావు ఉపన్యసిస్తూ శ్రీ నెహ్రూ భారతీయైక్యతకు, సెక్యూలరిజమ్‌కు గుర్తు అన్నారు.

తొలుత అబ్దుల్ రహమ్దు స్వాగతంపలికి సంఘం ఆశయాలు వివరించారు.

విజయభారతి విద్యానిలయంవార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, జనవరి 5—నాటి గురుకులవిద్య సత్యాన్వేషణకు, సత్యవ్రతనకు ఉపకరించగా, ఈ నాడు అది మానవునిమనుగడకు మాత్రమే ఉపయోగపడుతున్నదని స్థానిక విజయభారతివిద్యానిలయం సప్తమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రెసిడెంట్ శ్రీ పసల సూర్యనారాయణరావు అభిభాషించారు. హైయర్ సెకండరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ జె. గోపాలస్వామి విద్యానిలయానికి కొత్తగా తెచ్చిన రేడియో కు ప్రారంభోత్సవంచేశారు. శ్రీ డి. నారాయణరావు-రాజమండ్రి, నవభారతి గురుకులం వ్యవస్థాపకులు శ్రీ టి. బుల్లయ్య. ఆర్.టి.సి. మేనేజర్ శ్రీ రామకృష్ణారావు, అడ్వకేట్ శ్రీ నరసింహారావు ఉపన్యసించారు.

ప్రభుత్వంలో ప్రిన్సిపాల్ శ్రీ ఎం. ఎస్. రామదాసు వార్షిక నివేదిక సమర్పించారు.

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్పోర్ట్సులో వాడ్రేవు శ్రీరామచంద్రుడు, క్రీడలు, వ్యాసరచనలు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచారు.

జాతీయ రక్షణనిధికి పాఠశాల తరపున యిన్నూక్కిరూపాయలు సమర్పించారు.

గుంటూరు, జనవరి 5— కేంద్రకార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య, సప్లయిల మంత్రి శ్రీ రఘురామయ్య ఇక్కడకు రానున్న సందర్భంలో పట్టణ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన గాంధి పార్కులో ఏప్రిల్ తేదీ సాయంత్రం 5.30 గంటలకు బహిరంగసభ జరుగుతుంది.

సెంట్రల్ డెల్టాలో సమష్టి వ్యవసాయం

సంఘాల ఏర్పాటు విషయంపై పాత గన్నవరంలో చర్చ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, జనవరి 5— సెంట్రల్ డెల్టాలోని పేదరైతుల వ్యవసాయ సహకార సంఘాధ్యక్షుల, ప్రతినిధుల సమావేశం పాతగన్నవరం శాంతి భవనంలో శాసనమండలి సభ్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతన ఇటీవల జరిగింది. శాసనసభ్యులు శ్రీ పైనాల గణేశ్వరావు సభను ప్రారంభించారు. శ్రీ కడలి వచ్చారు. శ్రీ గొల్లకోటి నరసింహమూర్తి ప్రభృతులు మాట్లాడారు.

సెంట్రల్ డెల్టా సైడ్ ప్రాజెక్టుకు సంబంధించి సమష్టి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పడానికి బృహత్పరికల్పిక అమలుకు పూనుకొన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ సభలో తీర్మానించారు.

నూతనంగా నెలకొల్పే సమష్టి వ్యవసాయ సంఘాలలో "ల్యాండ్‌లెస్ పూర్" నిర్వచనానికి సంబంధించి, ఇదివరకే సభ్యులుగావున్న వారిగా స్వంత భూమిగాని, ఇప్పుడు అలాగానే లంక భూములుగాని 2½ ఎకరాలకు మించకుండా వుండే వారందరూ, భూ వసతిలేని వారుగానే ఎంచడానికి వీలుగా వుత్తర్వులు చేయవలసినదిగాను, ఒక కుటుంబంలో ఒకే సమయం వుండవలెననే రూలు అమలుజరుపడంలో చాలా కాలం నుంచి సమష్టి కుటుంబం నుంచి విడిపోయి, వేరే జీవనం గడిపే వారందరూ సంఘాలలో వుండేటట్టు చూడవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఒకచోటులో దొంగతనం

రాజోలు, జనవరి 5—ఇక్కడకు సమీపంలోని [illegible] ఇరవల శ్రీ లక్ష్మీకాంతి చిన్నయ్య [illegible] లోపలికి చొరబడి [illegible] రూ. 50 వేల విలువగల బంగారం, వెండిసామాను, నగదు దొంగిలించారు.

[illegible] "[illegible]" [illegible] శ్రీ [illegible] తెలియచేశారు. [illegible] సమాచారం అందవేశారు. ఇక్కడికి పిడుపు మై

క్రీడారామం :

కర్ణాటక జట్టుపై ఉస్మానియా గెలుపు

విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీ ఫలితాలు

మైసూర్, జనవరి 5— దక్షిణ మండల అంతర్విశ్వ విద్యాలయ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో నిన్న కర్ణాటక యూనివర్శిటీని ఉస్మానియా ఓడించింది.

స్కోర్ విశ్వేశ్వరరావు, ఓషిని 6-2 6-1 తేడాతోను, శ్రీనివాసరావు కులకర్ణిని 6-3 6-4 తోను ఓడించారు.

విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావులు కలసి ఓషి, కులకర్ణిలను 6-0, 6-2 తేడాతోను ఓడించారు.

ఉత్తర మండలం రంజీ ట్రోఫీ

తిరిగి సర్వీసెస్ జట్టు విజయం

న్యూఢిల్లీ, జనవరి 5— ఉత్తర మండలం రంజీట్రోఫీ చాంపియన్‌షిప్‌ను తిరిగి ఈసారికూడా సర్వీసెస్ గెలుసుకొన్నది

వారు రైల్వే జట్టుపై మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతతో ఈ చాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొన్నారు.

రైల్వే జట్టు నిన్న ఆటముగిసేసరికి ఆరు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది

సర్వీసెస్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 403 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 236 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

ఈ జట్టు సెమిఫైనల్స్‌లో బొంబాయి జట్టుతో పోటీ చేస్తుంది. ఈ పోటీ ఇక్కడ 28 నుంచి 31వ తేదీవరకు జరుగుతుంది.

విద్యార్థుల క్రికెట్

195 పరుగులకు లండన్ జట్టు ఆలౌట్

హైదరాబాద్ జట్టుచే వికెట్ నష్టపోకుండా 63

హైదరాబాద్, జనవరి 5— లండన్ స్కూల్ విద్యార్థుల జట్టుకు, హైదరాబాద్ విద్యార్థులకు మధ్య నే డిక్కడ జరుగుతున్న క్రికెట్‌పోటీలో లండన్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 195 పరుగులకు ఔటయ్యింది.

ఈ పోటీ రెండు రోజులపాటు జరుగుతుంది.

ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన హైదరాబాద్ స్కూల్స్ జట్టు టీ విరామ సమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 63 పరుగులు చేసింది.

జయంతిలాల్ 14, వజీమ్‌కులూర్ 37 పరుగులుచేసి ఇంకా బ్యాట్ చేస్తున్నారు.

"జనరల్ నిమ్మో కర్తవ్య నిష్ఠగల శాంతియోధుడు"

ప్రధాని శ్రీ శాస్త్రి, శ్రీ చవన్‌ల శ్రద్ధాంజలి

తాష్కెంట్, జనవరి 6—

కాశ్మీర్‌లో ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందం ప్రధానాధికారి జనరల్ నిమ్మో మృతిపట్ల తమ గాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ వై బి చవన్‌లు నేడు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌కు సందేశాలు పంపారు

లెఫ్టినెంట్ జనరల్ నిమ్మో మరణించాడన్న విషాదవార్త విని తాము ఎంతో విచారించామని, జమ్ము, కాశ్మీర్‌లో యుద్ధ విరమణశ్రేణి వెంబడి శాంతిని కాపాడడంలో ఆయన ఎంతగానో శోధ్రదినారని పై సందేశాలలో పేర్కొన్నారు.

జనరల్ నిమ్మో చిత్తశుద్ధిగలవారని, తన కర్తవ్యాన్ని నిర్భయంగా ఎర్వహించి తమ అభిమానాన్ని చూరగొన్నవ్యక్తిఅని శ్రీ శాస్త్రి, శ్రీ చవన్‌లు తమ సందేశాలలో తెలియజేశారు.

"శ్రీకాకుళం జిల్లాలో లెవీ రద్దుచేయాలి"

జిల్లా శాసనసభ్యులచే ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పణ

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— శ్రీకాకుళం జిల్లాలో ధాన్యం లెవీను రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ శ్రీకాకుళంజిల్లా శాసనసభ్యులు, జిల్లాపరిషత్ చైర్మన్‌లు కలసి ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు

ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రం ప్రతులను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి ప్రభృతులకు కూడా అందజేయడం జరిగింది.

కేరళకు మద్రాసు బియ్యం

జనవరిలో 30 వేల టన్నులు సప్లయి కాగలవట

మద్రాసు, జనవరి 5— మద్రాసు ప్రభుత్వం ఈ నెలలో కేరళకు 30 వేల టన్నుల బియ్యాన్ని సప్లయిచేయడానికి అంగీకరించింది

ఈ విషయాన్ని నే డిక్కడ కేరళ గవర్నర్ సలహాదారు శ్రీ ఎస్ ఇ ఎస్ రాఘవాచారి ప్రకటించారు. ఆయన ఇక్కడ కేరళ ఆహారపరిస్థితులగురించి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంతో చర్చించారు. ఈ చర్చలలో మద్రాసు ఆహారమంత్రి శ్రీ రామయ్య ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

మద్రాసు ఇదివరకే 17 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించిందని, మిగిలిన భాగాన్ని కూడా వీలైనంత త్వరలో రవాణా చేయగలదని శ్రీ రాఘవాచారి చెప్పారు

1965లో మద్రాసు రెండు లక్షలటన్నుల బియ్యాన్ని కేరళకు సప్లయి చెయడానికి అంగీకరించింది అందులో 1.5 లక్షల టన్నుల బియ్యం రవాణా అయ్యాయి.

శ్రీ భక్తవత్సలం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మద్రాసుకు ఆంధ్రప్రదేశ్ ఒక లక్ష టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తే కేరళకు రెండు లక్షల టన్నులు ఇవ్వడానికి తాము అంగీకరించామని అయితే నిరుడు ఆంధ్ర నుంచి సుమారు 50 వేల టన్నుల సరకు మాత్రమే అందిందని, అందుచేత కేరళకు లభ్యం కాగల నిల్వలు తగ్గిపోయాయని చెప్పారు.

కేరళ ఆహారపరిస్థితి చాల క్లిష్టంగా ఉన్నదని శ్రీ రాఘవాచారి అన్నారు రేషన్‌లో బియ్యం భాగాన్ని తాత్కాలికంగా బహుశా ఈనెల నుంచేతగ్గించవలసి వుంటుందని ఆయన తెలిపారు.

పంటినొప్పితో బాధపడలేక స్త్రీ ఆత్మహత్య

నాసిల్(నాన్సీ) జనవరి 5— ఒక స్త్రీ ఎంటినొప్పితో బాధపడలేక నిప్పు అంటించుకుని మరణించిన విషాద సంఘటన నిన్న ఇక్కడ జరిగింది

ఆమె బాధను సహించలేని పరిస్థితిలో వుండికూడా వ్యాధి నివారణకు వసూలు చేసే ఛార్జీలు హెచ్చుగావున్న కారణంగా వైద్యుని వద్దకు వెళ్ళడానికి నిరాకరించి, తుదకు ఆత్మహత్యకు పాల్పడినది

ఓడరేవుల రూపకల్పనకు స్వదేశీ ఇంజనీర్లతో కేంద్ర సంస్థ ఏర్పాటు

జాతీయ ఓడరేవుల అభివృద్ధి సంఘం నిర్ణయం

హైదరాబాద్, జనవరి 5— దేశంలోని ఓడరేవులకు రూపకల్పన చేయడానికి మన దేశంలోని ఇంజనీరింగ్ నిపుణులతో ఒక కేంద్ర సంస్థను ఏర్పాటు చేయడానికి జాతీయ ఓడరేవుల అభివృద్ధి బోర్డు నిర్ణయించిందని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. వి రాఘవులు నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో వెల్లడించారు

ఇటీవల కలకత్తాలో జరిగిన జాతీయ ఓడరేవుల అభివృద్ధిబోర్డు సమావేశంలో పాల్గొని వచ్చిన ఏడవ మంత్రి శ్రీ రాఘవులు ప్రసంగిస్తూ ఓడరేవులకు రూపకల్పన, నిర్మాణం విషయంలో మన దేశంలోని ఇంజనీర్లు విదేశఇంజనీర్లకు ఏమీ తీసిపోరని అన్నారు

ఈ విధంగా మన దేశంలోని ఇంజనీర్ల వ్రతిభను సక్రమంగా వినియోగించుకున్న పక్షంలో మన దేశానికి చాలా విదేశీమారక ద్రవ్యం పొదుపుకాగలదని ఆయన చెప్పారు

మన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకి ఇచ్చిన ఋణంలో 25 వ శాతం ఓడరేవుల అభివృద్ధికి వినియోగించినదని, అందులో ఎక్కువ మొత్తం విదేశీ మారక ద్రవ్యం రూపంలో ఓడరేవుల రూపకల్పన చేసే విదేశీ ఇంజనీర్లకు చెల్లించడం జరిగిందని శ్రీ రాఘవులు తెలియజేశారు.

కార్మికులకు పెన్షన్

ప్రావిడెంట్‌ఫండ్‌లో కొంత భాగం వినియోగానికి ఆలోచన జరుగుతున్నదట

కృష్ణాజిల్లా పర్యటనలో మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

('ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ప్రతినిధి) బందరు, జనవరి 5—

ప్రావిడెంట్ నిధులలో కొంతభాగాన్ని కార్మికులకు పదవీవిరమణ పిదప పెన్షన్ చెల్లింపుకు కేటాయించాలనే ప్రతిపాదన పరిశీలనలోవున్నట్టు కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్య వెల్లడించారు

శ్రీ సంజీవయ్య ఉయ్యూరు పంచదార కార్మికుల సమావేశంలో నేటి ఉదయం మాట్లాడుతూ ఈ విషయం వివరించారు ప్రావిడెంట్‌ఫండ్ నుంచి ఇటీవల హెచ్చించిన భాగాన్ని పెన్షన్ చెల్లింపు కిందకు జమచేసి దానికి ప్రభుత్వం మరికొంత నిధిని కూడా జతచేర్చి ఆ మొత్తం నుంచి కార్మికుడు పదవీవిరమణ పిదప నెలకు 20 రూపాయల నుంచి 150 రూపాయల వరకు పెన్షన్ కింద చెల్లించాలనే సంకల్పం వున్నదని అన్నారు.

శ్రీ సంజీవయ్య ఈ విషయం వివరిస్తూ ఈ స్కీము కార్మికులకు ప్రయోజనకరమైనదేనా ?' అని కార్మికులను ప్రశ్నించగా వారు ఆపథకం ఎంతో మేలైనదని ప్రత్యుత్తరం యిచ్చారు.

ఇటీవల హెచ్చించిన ప్రావిడెంట్ నిధి మొత్తం నూటికి దాదాపు మూడు వంతులు వుండగలదు.

ఎంచదారపరిశ్రమ రెండవవేతన సంఘం తాత్కాలిక సహాయాన్ని ప్రకటించాలని కార్మికులుఅభ్యర్థించగా, దాదాపు అన్ని వేతన సంఘాలు తాత్కాలిక సహాయాన్ని ప్రకటించినవని దానికి కారణం మన సంఘం తుది సిఫారసు రావడానికి కనీసం రెండు సంవత్సరాల వ్యవధి పట్టగలదని అందుచేత, కార్మికులకు తాత్కాలిక సహాయం ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.

అయితే న్యాయమూర్తి శ్రీ భీమశంకర అధ్యక్షతనవున్న పంచదార కార్మికుల వేతన సంఘం ఈ సమస్యపై నిర్ణయం తీసుకోవలసి వుంటుందని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఏకపక్షంగా కార్మికులు తమంత తాము మరొక రెండు వంతులు ప్రావిడెంట్ నిధికి చెల్లించడానికి సుముఖతను వ్యక్తపరుస్తున్నారని, ఈ ప్రతిపాదన కూడా పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు

రక్షణ నిధికింద పొదుపు ఉద్యమం ద్వారా ఒక రోజు వేతనం చెల్లించడంకంటే ఈ రూపంలో ప్రావిడెంట్ నిధిద్వారా దేశ రక్షణ కృషికి తోడ్పడడం ఉచితమని కార్మిక సంఘాలు భావిస్తున్నట్టు శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ వద్ద శ్రీ అడుసుమిల్లి విశ్వేశ్వరరావు, ప్లాంట్ మేనేజరు శ్రీ ఎం సీతారామరావు, డిప్యూటీ ప్లాంట్ మేనేజర్ శ్రీ వి గురుస్వామి కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ చొప్పవరపు సుబ్బారావు ప్రభృతులు కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య శ్రీ రఘురామయ్యకు స్వాగతం యిచ్చారు.

విజయ్ నూలుమిల్లు సందర్శన

విజయవాడ సమీపంలో ప్రస్తుతం నిర్మాణంలో వున్న విజయ్ నూలుమిల్లును కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య శ్రీ రఘురామయ్య నేటి ఉదయం సందర్శించడంతో రెండవ రోజు కోస్తా జిల్లాల సంయుక్త పర్యటన ప్రారంభమైనది.

మిల్లు తరపున శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య, డైరెక్టర్లు శ్రీయుతులు చనమోలు వెంకయ్య, సురేంద్రనాథ్, వర్మనాథం, మేనేజర్ శ్రీ వెంకయ్యచౌదరి ప్రభృతులు స్వాగతం యిచ్చారు.

మిల్లుకు అవసరమైన ఆధునిక యంత్రాలు దాదాపు వచ్చాయి.

తొలుత దీనిని 12 000 కదురుళ్ళతో ప్రారంభించి, 25 వేల కదురుళ్ళకు హెచ్చిస్తారు. ఈమేరకు అనుమతి కూడా లభించినదని మిల్లు డైరెక్టర్లబోర్డు చైర్మన్ శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య కేంద్ర మంత్రులకు వివరించారు

దారిలో పామర్రు, తరగటూరు, నుల్తానగరం కనుమూరు మున్నగు పెక్కు గ్రామాలలో మంత్రులకు పూలమాలలను సమర్పించారు.

నుల్తానగరంలో శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రభృతులు స్వాగతం యిచ్చారు.

బందరులో ఘన స్వాగతం

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యలకు బందరు పట్టణంలోవారులలో శ్రీయుతులు చావరాల బ్రహ్మానందం, మండలి వెంకట కృష్ణారావు ప్రభృతులు మేళతాళాలతో ఘనస్వాగతం యిచ్చారు.

బందరు పట్టణం ప్రధానవీధులను త్రివర్ణ పతాకాలతో అందంగాఅలంకరించారు ఉత్సవానికి అలంకరించినట్టుగా వాతావరణం వుంది

ముఖ్య కూడలి ప్రాంతమైన పట్టాభి మార్కెట్టువద్దనాలుగువైపులాఆర్చీలుకట్టారు నలువైపులకు వెళ్ళేరహదారులను త్రివర్ణ తోరణాలతో అలంకరించారు.

కేంద్రమంత్రులు నేటి ఉదయం 9-30 గంటలకు బందరు వచ్చారు. ట్రావెలర్స్ బంగళాలో పెక్కుమంది స్థానిక, జిల్లా కాంగ్రెసు నాయకులు వారిని కలుసుకొన్నారు కేంద్ర మంత్రులను కలుసుకున్నవారిలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి వెంకటస్వామి, పి సి సి సభ్యులు శ్రీ వడ్డి రంగారావు, జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ నాయుడు నాగేశ్వరరావు రోటరీక్లబ్బు కార్యదర్శి శ్రీ జి వి గున్నయ్య వెట్టి ప్రభృతులున్నారు

కేంద్ర మంత్రులతోపాటు శ్రీ వేదుల జగన్నాథరావు, ప్రభృతులు విజయవాడ నుంచి ఇక్కడకు వచ్చారు

శ్రీ సంజీవయ్య వయస్సు 49 సంవత్సరాలు అందుకు చిహ్నంగా బట్టణంలో 49 ఆర్చీలను ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు వీధులపై అలంకరణకు 'వైజయంతి కైకిసాన్ జైజవాన్' నినాదాలతో తోరణాలను ముద్రించి వాటిని వినియోగించారు.

కృష్ణా జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసన సభ్యులు శ్రీ పిన్నమంటి పమిదేశ్వరరావు ప్రభృతులుకూడా కేంద్రమంత్రులను కలుసుకొన్నారు.

రేవు సందర్శన

కేంద్రమంత్రులు బందరు ఎర్యటన రేవు సందర్శనతో ప్రారంభమైనది శ్రీ పెదసింగిలక్ష్మణరావు బందరు రేవు అభివృద్ధి సలహా సంఘం సభ్యులు ఘన స్వాగతం ఇచ్చారు

కేంద్ర మంత్రులు కొత్తగా వేస్తున్న రెండుమైళ్ళపైగా వున్న రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు ఈ రహదారి బందరు రేవు అభివృద్ధికి జీవనాడి వంటిది బందరు రేవు పనివారల సంఘం తరపున వినతిపత్రం సమర్పించారు.

మోటారు లాంచిపై కేంద్రమంత్రులు రేవును పరిశీలించారు,

జిల్లాప్రణాళిక సదస్సు

కృష్ణాజిల్లా భారత సేవక్ సమాజ్ అధ్వర్యాన నేటి ఉదయం ఇక్కడ జరిగిన ప్రణాళిక సదస్సుకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవంచేశారు. కేంద్ర సప్లయిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహించారు

సదస్సు సభాస్థలికి కేంద్ర మంత్రులు రాగానే శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు

జిల్లా భారత సేవక్ సమాజ్ అధ్యక్షులు సదస్సు ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. ప్రణాళికా ఎజయానికి ప్రజల సహకారం సాధించే విషయం సదస్సు చర్చిస్తుంది

శ్రీ సంజీవయ్య సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ, భారతదేశ విధానాలు, పద్ధతులు తెలిసినవారు, విజ్ఞులు, విజ్ఞాన వేత్తలు వానిలో పాల్గొని, దేశసౌభాగ్యం పెంపొందేందుకు దోహదం చేసే నిర్ణయాలు చేయగలరని ఆశిస్తున్నానని అన్నారు.

మాటలకు చేతలకు మధ్య ఎంతో అంతరం వున్నదని అంటున్నారు హెచ్చు ప్రచారం, హెచ్చుగా మాట్లాడడం జరుగుతున్నదని అయితే కార్యాచరణ నేటి అవశ్యకత అని అన్నారు

నిర్మాణకృషి ప్రాధాన్యం వివరించారు అశేష ప్రజావళికి సౌభాగ్యం, శాంతి సమకూర్చే కృషిజరగాలని అన్నారు

అందరికీ కలిగినప్పుడు నాకూ కలుగుతుంది అనే దృక్పథానికి స్వస్తిచెప్పాలని స్వీయ ప్రయోజనంతోపాటు సమాజ సంక్షేమం కోసం కృషిచేయాలని, ఇది ప్రతి ఒక్కరి విద్యుక్త ధర్మం అని శ్రీ సంజీవయ్య అన్నారు.

త్యాగశీలంతో, సంఘక్షేమంతో సేవచేసే మహాత్మాగాంధివంటివారు దైవసమానులని సేవపరాయణత్వాన్ని అలవరచుకోవాలని ఆయన అన్నారు

యంత్రాలవలె పనిచేయరాదని ఆలోచనా శక్తికి పదునుపెట్టి నిశిత పరిశీలనతో సమస్యలను యోచించాలని అన్నారు

ప్రజలకు అమృతం వర్షించి శుభంపూచే కార్యక్రమం గురించి సదస్సులు యోచించగలరని ఆశిస్తున్నానని శ్రీ సంజీవయ్య అన్నారు

శ్రీ రఘురామయ్య ప్రసంగం

గ్రామాలకి సదస్సుల అవశ్యకత వుంటోవున్నదని శ్రీ రఘురామయ్య అభిప్రాయపడ్డారు అన్నారు

ప్రభుత్వంపైనే పూర్తి ఆధ్యత మోపడం సబబుగాదని అన్నారు

ప్రజాసంక్షేమ కార్యక్రమాల బాగోగులను క్షుణ్ణంగా ప్రజలుపరిశీలించాలనిఅన్నారు ప్రజల క్రియాత్మకమైన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనకపోతే పురోగతి లేదని అన్నారు,

భీతి దేశ అభివృద్ధికి శ్రేయస్సుకు హానికరమని అన్నారు లౌకికం తగ్గించుకొని ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకొని వివక్షణాదృష్టితో ఆలోచించి చిన్న భిన్నాభిప్రాయాలు వున్నవారికి సమాన అవకాశాలు యివ్వాలని అన్నారు.

విమర్శనాత్మక శక్తి పెంపొందాలని ఇది కుంటుపడితే ప్రజాస్వామ్య వ్యవస్థ క్షీణతి టుందని, ఆసియా భవిష్యత్తు చీకటిమయం కాగలదని శ్రీ రఘురామయ్య అన్నారు

పదవులు పోతాయనే భయంతో విమర్శనాజ్ఞానాన్ని విస్మరించి వందిమాగధులుగా తయారయితే ప్రజాస్వామ్యభవిష్యత్తుశూన్యం అని శ్రీ రఘురామయ్య హెచ్చరించారు

బందరు శాఖ అధ్యక్షులు శ్రీ శీలంశెట్టి శ్రీధరరావు వందన సమర్పణ చేశారు.

చేతిపనిలో నిపుణులకు జాతీయ బహుమతులు

25 మంది ఎన్నిక

న్యూఢిల్లీ జనవరి 5—చేతిపనిలో నిపుణులు ఎన్నికైన 25 మందికి జాతీయబహుమతులు ప్రకటించారు

ఇక్కడి విజ్ఞాన్‌భవన్‌లో ఈ నెల 25 వ తేదీన ఏర్పాటుచేసే ప్రత్యేక సమావేశంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ బహుమతి గ్రహీతలకు వెయ్యి రూపాయలు నగదు దుశ్శాలువ కాంస్యఫలకం బహూకరిస్తారు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక చేతిపని నిపుణుడు 20 మందిలో ఒకరుగా ఎన్నికైనారు

ధరవరలు

పెద్దపట్టి

విజయవాడ, జనవరి 5—

కందులు కొత్త 100 కిలోగ్రాం	64.00
కందులు పాతవి	68.00
మినుములు	78.00
ఎపలు కొత్త	88.00
ఎపలు పాతవి	87.00
శనగలు	174.34
వేరుశనగకాయ	111.30
వేరుశనగనూనె	331.80
వేరుశనగ నువ్వు	160.00

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కిలోగ్రా	16.02
అక్కుళ్లు	63.45

ధాన్యం ధరలు

అక్కుళ్లు 75 కిలోగ్రాం	29.25
సంబర్లు (కిచిడి)	35.20

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	310.00
, 10 గ్రాములు	3.15

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	కొత్తవి	400.00
	పాతవి	420.00
పాలకొల్లులో	కొత్తవి	370.00
	పాతవి	410.00
అమలాపురం	పాతవి	400.00
	కొత్తవి	360.00

పెద్దాపురంలో శ్రీ కె. కామరాజు కాలధర్మం

సుప్రసిద్ధ దేశాభిమాని

(ఆంధ్రజ్యోతి విలేకరి)

పెద్దాపురం జనవరి 5—సుప్రసిద్ధన్యాయవాది ప్రముఖ దేశభక్తుడు శ్రీ కేశవరపు కామరాజుపంతులు తమ 83వ ఏట గత నెల 30 వ తేదీన ఇక్కడి స్వగృహంలో కాలధర్మ మెందారు ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు మనుమలు మనుమరాండ్రు వున్నారు

శ్రీ కామరాజుపంతులు శ్రీ ప్రకాశం, శ్రీ నాంబమూర్తితో కలసి స్వాతంత్ర్యోద్యమంలో వాల్గొని అనేకసార్లు జైలుశిక్షలు అనుభవించినదేశభిమాని అనేక ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థల సంస్థాపనకు ఆయన ఇక్కడ కృషి చేశారు

మీరొక యజమాను లైనట్టయితే

మీరు ముఖ్య నేవల 'లో ఫ్యాక్టరీలలోను, గనులలోను పెద పెద్ద రేవుల లోను పనివారలను నియమించే యజమానులయితేను మరియు 31 డిసెంబరు 1965 తో ముగిసే మీ నాలు నెలల బిల్లు రూ 1 500 కు మించితేను ది పర్సనల్ ఇంజరీస్ (కాంపెన్‌సేషన్ ఇన్స్యూరెన్స్) చట్టం 1963 కు వర్తిస్తుంది

ది పర్సనల్ ఇంజరీస్ (కాంపెన్‌సేషన్ ఇన్స్యూరెన్స్) ఎదకం 1963 క్రింద శత్రువుల పర్యలవలనకాని లేక శత్రువులను ఎదుర్కొనుటకు తీసుకొనే చర్యల వలనకాని మీ ఎనివారలకు దెబ్బలు తగిలితే వాటికి పరిహారంగా కొంత సొమ్మును యిచ్చేందుకు మీరు ఒక పాలసీని తీసికోవాలి.

ఈ ఎదకానికి "ది లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" (ప్రభుత్వపు ఏజెంటు మీరు ఇన్స్యూర్ చేయడానికి మీకు దగరలోవున్న ఎల్ ఐ సి ఆఫీసుకు 10 వ జనవరి 9 వ ఫిబ్రవరి 1966 మధ్యన దరఖాస్తులను పెట్టాలి 31 డిసెంబరు 1965లో ముగిసే నాల్గు నెలల బిల్లులోని మొత్తమునకు 100 రూ లకు 25 నయాపైసల చొప్పున 31 మార్చి 1966 నాటితో ముగిసే నాల్గు నెలలు ప్రీమియమ్‌ను ముందుగానే ప్రభుత్వఖజానా/రిజర్వుబ్యాంకు/స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలో కట్టదంచాలి ఎత్రముతో చలానాను చెల్లించవలెను

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాలన్నిటికోసం దరఖాస్తుపత్రాలు లభిస్తాయి

లేబర్ మరియు ఎంప్లాయ్‌మెంటు మంత్రిత్వశాఖ,

భారత ప్రభుత్వము.

DA-65/541

భారతీయ నౌకావాహక శక్తి పెంపుదల....

రేవులు — ఎగుమతి, దిగుమతులు

ఒక పెద్ద రవాణా నౌక వచ్చి చేరుతుంది రేవులో పని పెరుగుతుంది దూర ప్రాంతాలకు పోఫలసిన వరకు ఎగుమతి చేయబడుతుంది కొన్ని వారాల తర్వాత ఆ నౌక గమ్యస్థానం చేరుతుంది ఆ రేవులో తిరిగి పని పెరుగుతుంది

కొనా వాణిజ్యమంటే జలం కావాల్సిమాట—రేవులోను, సముద్రంపైన జలం కావాలి వీరందరూ చేరి ఏకత్వంతో ఎలిచేస్తారు అదే సముద్రమార్గాన సరుకుల రవాణా— అంటే దేశానికి అమూల్యమైన విదేశ ద్రవ్యమారక శిలత్వాన్ని సమకూర్చే సరుకుల ఎగుమతి అన్నమాట.

జయంతి 22 నౌకల సముదాయాన్ని కలిగివున్నది— తీర ప్రాంతాలలో తిరిగే ఏడు లిబర్టీ నౌకలు, ప్రపంచంలోని వివిధ దేశాలలోగల రేవులమధ్య తిరిగేవి ఎనిమిది ఇల్క్-కేరియర్లు, కోస్టర్‌లైన్ నౌకలు అయిదు, మానెనుకు రవాణాచేసే ఆయిల్ టాంకర్‌లు రెండు

JAYANTI

షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు & రిజిస్టర్డ్ ఆఫీసు

58, తోరాబాగ్, న్యూ ఢిల్లీ-3



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao

జలుబు?

పెప్స్ తీసుకోండి!

పెప్స్ టిక్కెలను మెల్లగా మెల్లగా కరగనిండి అందరికి అనుకూలమైన ఆరోగ్యవంతమైన ఆనందమును ఆస్వాదించండి వెంటనే మీకు నివారణ కలుగును మీ మెదడు గొంతుగ నొప్పి మరియు రొమ్ము నందలి బాధలకు నివారణకలుగును దగ్గు మరియు జలుబును కలుగజేసే క్రిములను నిర్మూలించుటకు ఇది సహాయపడును మీరు త్వరితంగానే నివారణను పొందగలరు

★ జలుబు మరియు గొంతుగ నొప్పికి అత్యుత్తమైనది
★ పిల్లలకు సురక్షితమైనది
★ అన్ని జనరల్ స్టోర్స్ మరియు కెమిస్టుల వద్ద దొరుకును

పెప్స్

శీఘ్రముగా నివారణ నొసగును

SHBI FP ITEL



ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు, మెస్సర్స్ వినోద్ అండ్ కంపెని, 15/9/521-24, జవహర్‌లాల్‌నెహ్రూరోడ్ (మహబూబ్‌గంజ్), పోస్టు బాక్సు 148, హైదరాబాద్-12